VISALAANDHRA VIJAYAWADA—Phone No. 316

విశాలాంధ్ర

రిజిష్టర్డు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

సంపుటి 2 ★ విజయవాడ : సోమవారం; జనవరి 11; 1954 ★ సంచిక 296

కొరియా చర్చల పునః ప్రారంభానికి ఉత్తరాది సంసిద్ధత

హాంకాంగు, జనవరి 9

అమెరికా ప్రతినిధి అర్థర్ డీన్ నిరంకుశంగా నిలిపివేసిన కొరియా ప్రాథమిక చర్చలను తిరిగి ప్రారంభించేందుకు ఉత్తరాదివారు సిద్ధంగా ఉన్నారని ప్యాంగ్యాంగ్ (ఉత్తర కొరియా రాజధాని) రేడియో నేడు ప్రకటించింది. కాని, అమెరికా వైపునుండి ఇంతవరకు ఈవిషయమై ఏలాంటి స్పందన కనబడలేదని తెలిపింది.

అమెరికాలో 32 లక్షలమంది నిరుద్యోగులు

వాషింగ్టన్ జనవరి 9

అమెరికాలో 18 లక్షల మందిమాత్రమే నిరుద్యోగులుగా వున్నారని అమెరికా ప్రభుత్వ వాణిజ్యశాఖ చేసిన ప్రకటన నిజంకాదు, మరో 14 లక్షలమందికూడా నిరుద్యోగులుగా వున్నారని 'కాంగ్రెస్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఆర్గనైజేషన్స్' అనే అమెరికా కార్మికసంఘ ఉపాధ్యక్షుడు నేడు స్పష్టంచేశాడు. ఈవిధంగా మొత్తం 32 లక్షలన్నా ఎక్కువమంది నిరుద్యోగులుగా బాధపడుతున్నారనీ, నిరుద్యోగసమస్య రానురాను విషమిస్తున్నదనీ అయనన్నాడు.

గవర్నర్ నిరంకుశ చర్యకు నిరసనగా ప్రతిపక్షం వాకౌట్

మంత్రుల జీతాల బిల్లు శాసనసభ పునర్నిర్ణయానికి పంపిన పద్ధతిపై శ్రీ నాగిరెడ్డిగారి తీవ్ర విమర్శ

ప్రతిపక్ష సభ్యులు లేనిసభలో మంత్రుల జీతాల హెచ్చింపు ఆమోదం

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, జనవరి 9

ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా మంత్రుల జీతాల బిల్లును శాసనసభ పునర్నిర్ణయానికి పంపించిన ఆంధ్ర గవర్నరు చర్యను, మంత్రివర్గ వైఖరినీ నిరసిస్తూ నేడు ప్రతిపక్ష సభ్యులంతా ఆంధ్ర శాసన సభనుంచి వాకౌటు చేశారు. వాకౌటు చేయడానికి ముందు గవర్నరుగారి ప్రజాస్వామ్య విరుద్ధచర్యను ప్రతిపక్ష నాయకులు చాలా తీవ్రంగా విమర్శించారు.

ప్రతిపక్ష సభ్యుల శాసనసభనుంచి నిష్క్రమించిన తర్వాత మంత్రుల జీతాలను అయిదువందలనుంచి వెయ్యి రూపాయిలకు పెంచుతూ ప్రభుత్వం ఒకసవరణ ప్రతిపాదిస్తే మిగిలిన సభ్యుల ఆమోదాన్ని పొందారు.

ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శుల నియమిస్తే అతడికి అరువందల జీతం, మంత్రులకు అయిదువందల జీతం వుంటుంది కాబట్టి ఈ అస్తవ్యస్త పరిస్థితిని సవరించాలని కోరుతూ గవర్నరు బిల్లును శాసనసభ పునర్నిర్ణయానికి పంపించారు. గవర్నరు పంపిన సందేశాన్ని స్పీకరు నల్లపాటి వెంకటరామయ్యగారు సభికులకు చదివి వినిపించారు.

ఆక్షేపణలు

మంత్రుల జీతాల బిల్లును శాసనసభ పునర్నిర్ణయానికి తిరిగి పంపించే హక్కు గవర్నరుకులేదని ప్రతిపక్షం వాదించగా ఊంకని స్పీకరు తీర్పు యిస్తూ తప్పారు. ఈ విధంగా ఈ సమస్యపై గంటన్నర వర్షం జరిగింది.

ప్రతిపక్షం తరఫున శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు అనేక ఉదాహరణలను పేర్కొంటూ ఈ బిల్లును తిప్పి పంపే అధికారం గవర్నరుకు లేదని నిరూపించారు.

రాజ్యాంగసూత్రం 199 ప్రకారం ఇది ద్రవ్య సమస్యకు సంబంధించిన బిల్లు అని కాబట్టి శాసనసభ పునర్విచారణకు తీస్కొని పంపే హక్కు గవర్నరుకులేదని అన్నారు. అందుకాయన ఈ క్రింది ఉదాహరణలను పేర్కొన్నారు.

ఒకటి: జీతాల కన్సాలిడేషను ఫండు నుంచి ఇస్తారు కాబట్టి కన్సాలిడేషను ఫండుకు సంబంధించిన బిల్లు అన్నీ రాజ్యాంగ సూత్రం 199-200 ల ప్రకారం ద్రవ్య సమస్యక బిల్లులే.

రెండు: ప్రజాధనంనుంచి వెచ్చించే ప్రతిబిల్లూ కూడా ద్రవ్య సమస్యకబిల్లే

మూడు: గవర్నరుగారు ఈబిల్లును 207వ సూత్రం మూడవ క్లాజుప్రకారం తిప్పి పంపించారు. ఈక్లాజు పూర్తిగా ద్రవ్య సమస్యక బిల్లులకు సంబంధించినది.

నాలుగు: మద్రాసు శాసనసభలో 1951 లో జీతాలబిల్లును ఎనుక శాసనసభకు పంపకుండా వచ్చినప్పుడు స్పీకరు శివషణ్ముగం పిళ్ళేగారు దీన్ని ద్రవ్య సమస్యక బిల్లుగా నిర్వచించారు.

శ్రీ వెంకటేశ్వర్లుగారు ఇలాగనే భారత రాజ్యాంగంనుంచి, మే యో రాసిన "పార్లమెంటరీ ప్రాక్టీసు" అనే గ్రంథంనుంచీ అనేక ఉదాహరణలను చూపి ఇది నిస్సంశయంగా ద్రవ్య సమస్యకమైన బిల్లేనని నిరూపించారు. అందుకని ఈ బిల్లును శాసనసభ పునర్విచారణకు పంపరాదని అన్నారు.

తర్వాత జాగిరెడ్డిగారు మాట్లాడుతూ నియమాలు నిబంధనలకట్టే శాస్త్ర ఇంగితజ్ఞానం కలవారెవరికైనా సరే ఇది ద్రవ్య సమస్యకమైన బిల్లు అనే విషయం స్పష్టంగా తెలుస్తుందన్నారు. అందుకని దీన్ని గవర్నరు శాసనసభకు తప్పి పంపడం అనుచితం అన్నారు.

స్పీకరు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారి ఆక్షేపణను త్రోసిపుచ్చుతూ సంప్రదాయాలను, ఆచారాలను తానొక విధిగా పాటించాలని ఎక్కడా లేదన్నారు. శివషణ్ముగం పిళ్ళేగారి తీర్పును తాను భాగుచేయవలసిన అవసరంలేదన్నారు. అందుకని ప్రతిపక్ష ఆక్షేపణలన్నిటినీ త్రోసివేస్తూ సవరణ ప్రతిపాదించవలసిందిగా సంజీవరెడ్డిగారిని కోరారు.

స్పీకరు ఆజ్ఞానుసారం సంజీవరెడ్డిగారు మంత్రుల జీతాన్ని వెయ్యి రూపాయిలకు పెంచుతూ సవరణ ప్రతిపాదించగా శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు లేచి ఆ సవరణ ప్రతిపాదనను ఎవరు బలపరుస్తున్నారని అడిగారు దానిపైన స్పీకరు కలుగచేసుకొని ప్రభుత్వ ప్రతిపాదనలను బలపరిచేవారు అవసరంలేదన్నారు.

అయితే ఈ సవరణను సంజీవరెడ్డిగారు వ్యక్తిగతమోదాతో ప్రవేశపెట్టినారే కాని అందులో ఉపముఖ్యమంత్రి అని ఎక్కడాలేదు కాబట్టి ఇది అధికార పూర్వక సవరణ కాదని శ్రీ పిల్లలమర్రి ఆక్షేపించారు. ఈ ఆక్షేపణనుకూడా స్పీకరు త్రోసిపుచ్చారు

గవర్నరుకూడా రాజీనామా ఇస్తారా అని ప్రశ్న

ఈ బిల్లు పునర్విచారణకోసం గవర్నరు పంపించారు. కాబట్టి సభవారు ఒకవేళ సవరణను తిరస్కరిస్తే అప్పుడు మంత్రివర్గంతో పాటు గవర్నరుగారు కూడా రాజీనామా ఇస్తారా అని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కోలా సుబ్బారెడ్డిగారు ప్రశ్నించేసరికి సభవారంతా గొల్లున నవ్వారు.

సంజీవరెడ్డిగారి సవరణపై వోటు వచ్చేసరికి ప్రతిపక్ష సభ్యులంతా సభనుండి నిష్క్రమించారు. ఈ వాకౌట్‌లో కమ్యూనిస్టు పార్టీ, కృషికార్ లోక్‌పార్టీ, ప్రజా సోషలిస్టు పార్టీల సభ్యులూ మరికొంత మంది స్వతంత్రులూ పాల్గొన్నారు.

ప్రతిపక్ష సభ్యులంతా నిష్క్రమించగా శూన్యశాసన సభలో సంజీవరెడ్డిగారి సవరణ నెగ్గినట్లు స్పీకరు ప్రకటించారు.

శ్రీ నాగిరెడ్డి నిరసన

వాకౌటుకుపూర్వం ప్రతిపక్షనాయకులు శ్రీ నాగిరెడ్డి గవర్నరుగారి ప్రజాస్వామ్యవ్యతిరేకచర్యను తీవ్రంగా విమర్శిస్తూ ప్రసంగించారు. ఆయన ఇలా అన్నారు:

అసలు ఇప్పుడు పుట్టిన పసుపు మంత్రుల జీతాలు పెంచాలా అక్కర లేదా అని కాదు. నేను ప్రశ్నించేది గవర్నరుగారి ప్రజాస్వామ్య విరుద్ధ చర్యను మాత్రమే. ఈ ప్రజాస్వామ్య విరుద్ధచర్యకు కమ్యూనిస్టుపార్టీ ప్రతిఘటిస్తుందని ప్రకటిస్తున్నాను.

గవర్నరుగారి చర్య సభవారికి అవమానకరంగా వుంది. గవర్నరు ద్రవ్యసమస్యక బిల్లును శాసనసభ పునర్నిర్ణయంకోసం లిప్పివంపిన ఉదంతం భారతదేశంలో ఇదే ప్రథమం. మంత్రుల జీతాలు పార్లమెంటరీ కార్యదర్శుల జీతాలలో అస్తవ్యస్త పరిస్థితి వుంటే మంత్రుల జీతాలు పెంచవలసిందనో పార్లమెంటరీ కార్యదర్శుల జీతాలను తగ్గించవలసిందనో కోరడం సబబు. అంతేకాని మంత్రుల జీతాలను హెచ్చించే సమస్యను మాత్రమే సభవారు ఆలోచించాలని మరకు పెట్టడం సభవారికి తీరని అవమానం. గవర్నరుగారు నియమితుడైన ఉద్యోగి, మేము ప్రజలఎన్నుకొన్న ప్రజాప్రతినిధులము. అందుకని ప్రజా ప్రతినిధుల యడల ఆయన ఇలానిరంకుశంగా ప్రవర్తించడం తగదు.

అదీకాక ఈ శాసనసభ సమావేశం డిసెంబరు 28వ తేదీన ప్రారంభమైంది. పన్నెండు రోజులనుంచీ ఈ బిల్లును శాసనసభకు పంపక ఇంక శాసనసభ మూసుకుంటుందనగా ఈరోజునే ఎందుకు పంపించవలసివచ్చింది? ఇప్పటికే సభ్యులలో చాలామంది అలిసిపోయి ఇళ్లకు తిరిగిపోయారు. అటువంటి స్థితిలో ఈ బిల్లును ఇప్పుడు పంపడం అసంగతమని నేను భావిస్తున్నాను.

గత సమావేశంలో ఈ బిల్లును సభవారామోదించి నప్పుడు మంత్రివర్గం రాజీనామా చేయవలసిన అవసరంలేదని ఆర్థికమంత్రిగారు ప్రకటించారు. యీ బిల్లునుతిరిగి శాసనసభలో ప్రవేశపెట్టడమంటే సభవారిని అగౌరవపరచినట్లు కాదా? అనిఆయనను ప్రశ్నిస్తున్నాను.

ఈ ప్రజాస్వామ్య విరుద్ధ అవమానకర ధోరణిని నేను తీవ్రంగా నిరసిస్తున్నాను. ప్రతిపక్ష సభ్యులమైన మేము ఈ బిల్లుపై వోటింగులో పాల్గొనము అని చెప్పి స్పీకరు వోటింగుప్రారంభించగానే ప్రతిపక్ష సభ్యులంతా శాసనసభనుంచి నిష్క్రమించారు.

అమెరికాలోముంచుకొచ్చే ఆర్థిక సంక్షోభం

బ్రిటిష్ కామన్వెల్తు దేశాలకు ఉరి పాశం అని మాస్కో రేడియో వ్యాఖ్యానం

లండన్, జనవరి 8

"ఒకవైపు అమెరికాలో ఆర్థికసంక్షోభం రోజురోజుకు తీవ్రమవుతూంది. మరోవైపు బ్రిటన్-అమెరికాలమధ్య వైరుధ్యాలు నానాటికి పెరుగుతున్నాయి. ఇలాంటి వాతావరణంలో బ్రిటిష్ కామన్వెల్తు దేశాల ఆర్థికమంత్రుల సమావేశం సిడ్నీ (ఆస్ట్రేలియా)లో జరుగుతూంది," అని మాస్కో రేడియో నేడు వ్యాఖ్యానించింది.

ఇంకా ఇలాఅన్నది:

"తీవ్రపరిస్థితి పెట్టుబడిదారీ దేశాలన్నిటి ఆర్థికవ్యవస్థ పునాదులకే దెబ్బ తీసేలావుంది. ముఖ్యంగా బ్రిటిషు సామ్రాజ్య దేశాలకు తీవ్రమైనదే మరి తీవ్రం.

"అమెరికాలో, యుద్ధసన్నాహాల ద్వారా, ఆయుధోత్పత్తిద్వారా, ఆర్థిక విశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికి ఎంతగింజుకున్నా, 1953 లోనే తీవ్ర ఆర్థిక సంక్షోభ సూచనలు స్పష్టంగా కనబడనారంభించాయి. కొత్త సంవత్సరంలో అది మరీ విషమించే జాడలు కనబడుతున్నాయి.

"అమెరికాలో ముంచుకొస్తున్న ఈ సంక్షోభం, బ్రిటిష్ సామ్రాజ్య దేశాలకు చాలా ప్రమాదకర పరిస్థితులను తెచ్చిపెడుతూంది. తన ఇబ్బందుల నుండి బయటపడడానికి అమెరికా దిక్కుమాలిన తగ్గించి, ఎగుమతులను బాగా పెంచజూస్తుంది. ఇది బ్రిటిష్ సామ్రాజ్య దేశాల వర్తకానికి గొడ్డలిపెట్టు.

"ఈ విధంగా అమెరికా పోటీయే కాకుండా, బ్రిటిష్ సామ్రాజ్య దేశాలకు పడమటి జర్మనీ, జపాను దేశాల పోటీకూడా ఇంకా తీవ్రమయే సూచనలు స్పష్టంగా కనబడుతున్నాయి. బ్రిటన్ ఎగుమతి వ్యాపారమూ, బ్రిటిష్ సామ్రాజ్యంలోని మరికొన్ని దేశాల ఎగుమతులూ ఇప్పటికే బాగా తగ్గిపోతున్నాయి. ఇదమధ్యంతో ఎగుమతి వ్యాపారానికి మరింత ప్రమాదకర పరిస్థితులు తప్పవు.

"ఈ ప్రమాదాన్ని తప్పించుకోడానికి ప్రజాస్వామిక దేశాలతో వర్తకాన్ని అభివృద్ధి చేసుకోవడంకన్నా మార్గంలేక అభిప్రాయాన్ని బ్రిటిషు సామ్రాజ్య దేశాలలోతరచు ప్రకటిస్తున్నారంటారు.

"ఇప్పటి కామన్వెల్తు ఆర్థిక మంత్రుల సమావేశంలో ఏమి నిర్ణయిస్తారో అప్పుడే చెప్పలేము. తమ తమ దేశాల ఆర్థిక పరిస్థితిని బాగుచేసుకోడానికి తగిన కొత్త పంథా తొక్కాలనే నిర్ణయిస్తారో, లేక; ప్రజాస్వామ్యదేశాలకువ్యతిరేకంగా కామెంతకాలం అనుసరించిన విరక్షతా విధానాన్నే అవలంబించి, తత్ఫలితంగా చేయూరిన అగాధాన్ని మరింత తీవ్రం చేసుకుంటారో, ఇప్పుడప్పుడే చెప్పలేము."

ఆర్థిక మంత్రుల సమావేశం ప్రారంభం

సిడ్నీ, జనవరి 8

బ్రిటిష్ కామన్వెల్తు దేశాల ఆర్థిక మంత్రుల సమావేశం సిడ్నీలోని 'ఆస్ట్రేలియా హోటలు'లో నేడు ప్రారంభమయింది.

తొలిసమావేశం అయిదు నిముషాలే జరిగిన తరువాత వాయిదా పడింది.

అరబ్ దేశాలలో బ్రిటిష్ వస్తు బహిష్కరణ?

కెయిరో, జనవరి 8

అరబ్ దేశాలపట్ల బ్రిటన్ వ్యతిరేక ప్రదర్శించుకొన్నందున బ్రిటిషు వస్తువులను బహిష్కరించాలని అరబ్ లీగ్‌ను కొన్ని దేశాలు కోరుతాయని తెలుస్తూంది

బ్రిటన్-ఈజిప్టుల సంబంధాలను గురించి లేపు అరబ్‌లీగ్ కౌన్సిల్ చర్చించినపుడు ఈ విషయం చర్చకు వస్తుంది.

సూయజ్ కాలువ సమస్యపట్ల బ్రిటన్ ప్రదర్శించుతున్న వైఖరికీ, ఈజిప్టు తదితర అరబ్ దేశాలలో బ్రిటన్ సాగించుకున్న దురాక్రమణ చర్యలకూ అసంతృప్తిగా ఈ ఉద్యమం లేవదీస్తారని తెలుస్తూంది.

సామ్రాజ్య దేశాలలోతరచు ప్రకటించు నారంభించారు.

"ఇప్పటి కామన్వెల్తు ఆర్థిక మంత్రుల సమావేశంలో ఏమి నిర్ణయిస్తారో అప్పుడే చెప్పలేము. తమ తమ దేశాల ఆర్థిక పరిస్థితిని బాగుచేసుకోడానికి తగిన కొత్త పంథా తొక్కాలనే నిర్ణయిస్తారో, లేక; ప్రజాస్వామ్యదేశాలకువ్యతిరేకంగా కామెంతకాలం అనుసరించిన విరక్షతా విధానాన్నే అవలంబించి, తత్ఫలితంగా చేయూరిన అగాధాన్ని మరింత తీవ్రం చేసుకుంటారో, ఇప్పుడప్పుడే చెప్పలేము."

ఆర్థిక మంత్రుల సమావేశ ఆవశ్యకత

తన ప్రకటనలో చౌ-ఎన్-లై ఇలా అన్నాడు:

"యూరప్‌లో లాగానే, ఆసియాలోకూడా కొన్ని ప్రధాన అంతర్జాతీయ సమస్యలు, వాటికి సంబంధించిన అగ్రరాజ్యాలన్నీ కలిసి పరిశీలించవలసిన దశకు వచ్చాయి.

"బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, సోవియటు,చైనా అగ్రరాజ్యాలయిదూ సమావేశయయి అంతర్జాతీయ సమస్యలను చర్చించాలన్న సోవియటు ప్రతిపాదనను చైనా, ఈ కారణంచేత పూర్తిగా బలపరుస్తుంది.

"జెనీవాలో నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశం త్వరలోనే జరుగనున్నది. ప్రధాన అంతర్జాతీయసమస్య పరిష్కారంకోసం చైనా ప్రజా రిపబ్లిక్కును కలుపుకొని అయిదు అగ్రరాజ్యాల సమావేశం జరిగేందుకు ఈ జెనీవా సమావేశం దాతీయకలిగినట్లయితే, అంతర్జాతీయ ఉద్రిక్తత అంతమొందించి, ప్రపంచ శాంతి భద్రతల సంరక్షణకు మహోపకారం చేసినదవుతుంది."

కొరియాలో తక్షణ అవసరాలు

కొరియా సమస్యను ప్రస్తావిస్తూ చౌ-ఎన్-లై ఇలా అన్నాడు:

"కొరియా విషయంలో ఈనాడు కావలసినది యుద్ధ ఖైదీలకు నచ్చజెప్పడాన్ని నిలిపివేయడమూ, వారిని బలవంతపెట్టడమూ కాదు. కొరియా రాజకీయ సమావేశాన్ని అతి త్వరగా జరిపించడమే నేటి ప్రధాన కర్తవ్యం.

"అందువల్ల, మిగిలి ఉన్న యుద్ధ ఖైదీలకు నచ్చజెప్పడాన్ని తక్షణం తిరిగి ప్రారంభించాలి. ఆ కార్యక్రమానికి నిర్ణయించిన 90 రోజులకుపూర్తిగా మినహాయింపు యివ్వాలి.

"జానితో పాటు, ఖైదీలను నచ్చజెప్పడం యుద్ధ విరమణ ఒడంబడిక నిబంధనల ననుసరించి, నిరాటంకంగా సాగడంకోసం, ఖైదీశిబిరాల్లోని సింగ్మన్‌రీ, చాంగ్ కై-షేక్ ఏజంట్లను పూర్తిగా ఏరివేయాలి; ఖైదీలను హింసించడంతో బెదరించి అణచి ఉంచేందుకు ఏర్పడిన రహస్య సంస్థలను విచ్ఛిన్నం చేయాలి. యుద్ధ ఖైదీల హక్కులు విచ్ఛిన్నక చర్యలు సాగించేవారికి బాగా ఊతయోగ పడుతున్నాయి. కాబట్టి, ఆ హక్కులను పరిమితం చేయాలి."

కొరియా రాజకీయ సమావేశం గురించి ఇలా అన్నాడు:

"కొరియా రాజకీయ సమావేశం విషయంలో అమెరికా మొకటేగాదీ ప్రతిబంధక వైఖరినే అవలంబించింది.

"ఆరంభంలోనే వి. రా. సం. ఏడవ, ఎనిమిదవ సమావేశాల్లో

(మిగతా 8వ పేజీ 5వ కాలంలో)

"కాంగ్రెసుసమూర్తిగాసాగనంపేందుకు ప్రజలు ఆయత్తంకావాలి"

కేరళ కమ్యూనిస్టు నాయకుని పిలుపు

తిరువాన్‌కూర్ - కొచ్చిన్‌లో ఎన్నికల సంరంభం

(విశాలాంధ్ర విలేఖరి)

త్రివేంద్రం, జనవరి 9

117 స్థానాలకు 346 మంది అభ్యర్థులు నామినేషనులు నిన్న దాఖలు చేయడంతో తిరువాన్‌కూర్ - కొచ్చిన్ రాష్ట్రంలో ఎన్నికల పోరాటం ప్రారంభమైంది. రాష్ట్రంలో కాంగ్రెసును పూర్తిగా సాగనంపడానికి ఆయత్తం కావలసిందిగా ప్రజలకు కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ గోవింద నాయర్ పిలుపిచ్చారు.

కేరళ రాష్ట్రంలో నేడెక్కడ చూచిన ఎన్నికల కోలాహలమే. ప్రఖ్యాత ప్రజానాయకులంతా కాంగ్రెసు మంత్రులతో పోటీపడ్తున్నారు ఇది ప్రజలను ఎంతగానో ఉత్సాహపరుస్తోంది.

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు శ్రీ గోవిందనాయర్ మంత్రి కలాహిల్‌ను ఆయన స్వస్థ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న వార్త నేడు పతాక శీర్షికలతో అన్ని పత్రికలూ ప్రకటించాయి ఆలాగే ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు అచ్యుత మీనన్ మంత్రి పొనపిళ్ళపై ఆయన నియోజకవర్గంలోనే పోటీ చేస్తున్న విషయంకూడా ప్రజలు విపరీతంగా చర్చించుతున్నారు కాంగ్రెసు మహా నాయకులంతా కాంగ్రెసుకు రాజీనామాలు చేసి ఇండిపెండెంటులే ఉన్నారు. పోలీసుమంత్రి వర్గీయులతో శ్రీమతి మాత్యూ పోటీ చేస్తున్నది.

వామపక్ష ఐక్యసంఘటనలో ప్రధాన భాగంగాఉన్న కమ్యూనిస్టు పార్టీ 43 స్థానాలకు పోటీచేస్తున్నది రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ 12 స్థానాలకూ, కేరళ సోషలిస్టు పార్టీ 5 స్థానాలకూ పోటీచేస్తున్నది.

కాంగ్రెసు రెండు స్థానాలకు తప్ప తతిమ్మాలన్నిస్థానాలకు పోటీచేస్తున్నది.

ప్రజా సోషలిస్టుపార్టీ 41 స్థానాలకు పోటీచేస్తున్నది. తిరువాన్కూరు తమిళనాడ్ కాంగ్రెసుపార్టీ 18 స్థానాలకు .. ముఖ్యంగా తమిళప్రాంతాల్లో పోటీ చేస్తున్నది. 59 స్థానాలకు 85 మంది స్వతంత్ర అభ్యర్థులు నామినేషనులు దాఖలు చేశారు. వీరిలో కొంతమంది వామపక్షాలతో సన్నిహిత సంబంధం కలవారు.

జనవరి 11 వ తేదీన నామినేషన్లను స్క్రూటినీ చేస్తారు.

చైనా,సోవియట్‌లతో బర్మా వర్తక ఒడంబడిక

త్వరలో సంభవం

రంగూన్, జనవరి 9

సోవియట్ యూనియన్, చైనాలతో బర్మా త్వరలోనే వర్తక ఒడంబడిక చేసుకో బోతున్నదని అభిజ్ఞ వర్గాలకల్ల తెలుస్తూంది.

గత రెండు నెలలుగా ఈ విషయమై ప్రాథమిక సంప్రతింపులు కొనసాగుతున్నాయి.

మాస్కో, పెకింగ్‌లలోని బర్మా రాయబారులను సంప్రతింపులకై బర్మా ప్రభుత్వం పంపించింది.

చైనాకు బర్మా తన బియ్యం ఎగుమతిచేసి బొగ్గు ఇతరవస్తువులను దిగుమతిచేసుకుంటుంది. ఇదివరలో భారతదేశంనుండి 8 లక్షల టన్నుల బొగ్గును బర్మాదిగుమతిచేసుకుంటుంది. బహుశా ఇది ఇకముందు ఆపివేయవచ్చును.

సోవియటునుండి బర్మా యంత్రపరికరాలు తెప్పించుకుంటుంది. వీటికిబదులుగా బర్మా ఎగుమతిచేసే వస్తువు తేమిటో ఇంకా తెలియలేదు.

భారత వైమానిక సర్వసేనాని

శ్రీ ఎస్. ముఖర్జీని నియమిస్తూ భారత ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 9

భారత వైమానిక శాఖ సర్వసేనానిగా ఎయిర్ మార్షల్ ఎస్. ముఖర్జీని నియమించుతూ నేడు భారత ప్రభుత్వం ప్రకటించింది శ్రీముఖర్జీ ఏప్రిల్ ఒకటవ తేదినుండి తన నూతన పదవిని స్వీకరిస్తారు.

కొరియా విషయంలో తక్షణ అవసరాలు

ఖైదీల హితబోధా, కొరియా చర్చలూ, తక్షణంప్రారంభించాలని చౌ-ఎన్‌లై ప్రకటన

హాంకాంగ్, జనవరి 9

కొరియా రాజకీయ సమావేశం గురించిన ప్రాథమిక చర్చలనూ, మార్పిడికి నిరాకరించిన యుద్ధ ఖైదీలకు నచ్చజెప్పడాన్నీ, తిరిగి వెంటనే ప్రారంభించడం అవసరమని సూచిస్తూ చైనా ప్రధాని చౌ-ఎన్‌లై నేడొక ప్రకటన చేశాడు. దీనిని పెకింగ్ రేడియో ప్రసారంచేసింది.

ఐ. రా. స నిర్ణయాన్ననుసరించి ప్రారంభమైన ఈ ప్రాథమిక చర్చలను, ఉత్తర దిశగా అమెరికా నడుపించారన్న సంటిసాంతో అమెరికాప్రతినిధి ఆర్థర్ డీన్ లోగడ నిరంకుశంగా నిలిపివేయడం వల్లనే ఏమీ సాధ్యమవకపోవడమే కాదు ఏమీ సాధ్యమవకపోవడానికి చౌ-ఎన్-లై తన ప్రకటనలో హెచ్చరించాడు.

అయిదు అగ్రరాజ్యాల సమావేశ ఆవశ్యకత

తన ప్రకటనలో చౌ-ఎన్-లై ఇలా అన్నాడు:

"యూరప్‌లో లాగానే, ఆసియాలోకూడా కొన్ని ప్రధాన అంతర్జాతీయ సమస్యలు, వాటికి సంబంధించిన అగ్రరాజ్యాలన్నీ కలిసి పరిశీలించవలసిన దశకు వచ్చాయి.

"బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, సోవియటు,చైనా అగ్రరాజ్యాలయిదూ సమావేశయయి అంతర్జాతీయ సమస్యలను చర్చించాలన్న సోవియటు ప్రతిపాదనను చైనా, ఈ కారణంచేత పూర్తిగా బలపరుస్తుంది.

"జెనీవాలో నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశం త్వరలోనే జరుగనున్నది. ప్రధాన అంతర్జాతీయసమస్య పరిష్కారంకోసం చైనా ప్రజా రిపబ్లిక్కును కలుపుకొని అయిదు అగ్రరాజ్యాల సమావేశం జరిగేందుకు ఈ జెనీవా సమావేశం దాతీయకలిగినట్లయితే, అంతర్జాతీయ ఉద్రిక్తత అంతమొందించి, ప్రపంచ శాంతి భద్రతల సంరక్షణకు మహోపకారం చేసినదవుతుంది."

కొరియాలో తక్షణ అవసరాలు

కొరియా సమస్యను ప్రస్తావిస్తూ చౌ-ఎన్‌లై ఇలా అన్నాడు:

"కొరియా విషయంలో ఈనాడు కావలసినది యుద్ధ ఖైదీలకు నచ్చజెప్పడాన్ని నిలిపివేయడమూ, వారిని బలవంతపెట్టడమూ కాదు. కొరియా రాజకీయ సమావేశాన్ని అతి త్వరగా జరిపించడమే నేటి ప్రధాన కర్తవ్యం.

"అందువల్ల, మిగిలి ఉన్న యుద్ధ ఖైదీలకు నచ్చజెప్పడాన్ని తక్షణం తిరిగి ప్రారంభించాలి. ఆ కార్యక్రమానికి నిర్ణయించిన 90 రోజులకుపూర్తిగా మినహాయింపు యివ్వాలి.

"జానితో పాటు, ఖైదీలను నచ్చజెప్పడం యుద్ధ విరమణ ఒడంబడిక నిబంధనల ననుసరించి, నిరాటంకంగా సాగడంకోసం, ఖైదీశిబిరాల్లోని సింగ్మన్‌రీ, చాంగ్ కై-షేక్ ఏజంట్లను పూర్తిగా ఏరివేయాలి; ఖైదీలను హింసించడంతో బెదరించి అణచి ఉంచేందుకు ఏర్పడిన రహస్య సంస్థలను విచ్ఛిన్నం చేయాలి. యుద్ధ ఖైదీల హక్కులు విచ్ఛిన్నక చర్యలు సాగించేవారికి బాగా ఊతయోగ పడుతున్నాయి. కాబట్టి, ఆ హక్కులను పరిమితం చేయాలి."

కొరియా రాజకీయ సమావేశం గురించి ఇలా అన్నాడు:

"కొరియా రాజకీయ సమావేశం విషయంలో అమెరికా మొకటేగాదీ ప్రతిబంధక వైఖరినే అవలంబించింది.

"ఆరంభంలోనే వి. రా. సం. ఏడవ, ఎనిమిదవ సమావేశాల్లో

అంధ్రరాష్ట్ర శాసనసభలో కమ్యూనిస్టు పార్టీ

నాయకుడుగా శ్రీనాగిరెడ్డి, ఉపనాయకుడుగా శ్రీ మోటూరు హనుమంతరావుగార్ల ఎన్నిక

కర్నూలు, జనవరి 10

ఆంధ్ర శాసనసభా కమ్యూనిస్టుపార్టీ నాయకుడుగా శ్రీ తరిమెల నాగిరెడ్డి, ఉపనాయకుడుగా శ్రీ మోటూరు హనుమంతరావుగార్లు ఈవేళ జరిగిన పార్టీ సమావేశంలో ఎన్నుకోబడ్డారు.

ఈమధ్యే రాష్ట్రంనుండి ఆంధ్ర విడిపోయిన తరువాతకూడా మద్రాసు శాసనసభా కమ్యూనిస్టుపార్టీ నాయకుడుగా ఉన్న నాగిరెడ్డిగారే ఆంధ్ర నాయకుడుగా వ్యవహరిస్తున్నారు.

ఆంధ్రపార్టీ నాయకుడు, ఉపనాయకుడు, కార్యవర్గాన్ని ఎన్నుకొనేందుకు నేడు శాసనసభా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సమావేశం జరిగింది.

పార్టీనాయకుడుగా శ్రీతరిమెల నాగిరెడ్డి ఉపనాయకుడుగా శ్రీ మోటూరి హనుమంతరావు, కార్యదర్శిగా శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగార్లు ఎన్నుకోబడ్డారు.

పార్టీ కార్యవర్గ సభ్యులుగా శ్రీ కోట్లా వెంకయ్య, గుంటూరు బాబు రావయ్య, కాట్రగడ్డ రాజగోపాలరావుగార్లు ఎన్నుకోబడ్డారు

పార్టీ చీఫ్‌విప్‌గా శ్రీ యం. వి. భద్రంగారు ఎన్నుకోబడ్డారు (వి వి)

విశాలాంధ్రలో 40 కేంద్రాలలో

1954 జనవరి 11 సోమవారం
విజయ సంవత్సర
పుష్య శుద్ధ
సప్తమి రా. 8-28
ఉత్తరాభాద్ర వ. 12-20

విశాలాంధ్ర

11-1 54 సోమవారం

ఆంధ్ర గవర్నరు నియంతృత్వం

ఆంధ్ర మంత్రుల జీతాలు రు. 1000 నుంచి 500 లకు తగ్గించు కోవాలనే సవరణ గత ఆంధ్రశాసన సభచే ఆమోదింపబడింది. అది అమలు జరిగేటట్లు చూడ్డం ప్రజాస్వామ్య పద్ధతి.

కాని చీటికీ మాటికీ "ప్రజాస్వామ్య" మంత్రాలు వల్లించే కాంగ్రెసు నాయకత్వం అనేక సమస్యల్లో మాదిరిగానే ఈ సమస్యపై కూడా ప్రజాస్వామ్యాన్ని హత్య చేయదలచుకొంది.

ఆంధ్ర శాసనసభ తన నిర్ణయాన్ని మార్చుకొని మంత్రుల జీతాలు యథాప్రకారంగా రు 1000 ఉండేటట్లు బిల్లును సవరించమని ఆదేశించిన ఆంధ్ర గవర్నరు చర్యయే యిందుకు కారణం.

ప్రజలచే ఎన్నుకోబడి ప్రజలకు ప్రాతినిధ్యం వహించవలసిన శాసనసభ హక్కులను గడ్డిపోచతో సమానంగా చూస్తున్న ఆంధ్ర గవర్నరుయొక్క చర్యను ప్రజాస్వామ్యమని యెలా పిలువగలం? భారత రాజ్యాంగచట్టం ప్రకారం ద్రవ్యవిషయిక బిల్లులపై గవర్నరుకు ఎట్టి అధికారం లేదని వాదించిన ప్రతిపక్ష సభ్యుల అక్షేపణనైనా ఖాతరు చేయకపోవడం నియంతృత్వం కాదా?

గత సమావేశంలో రు 500 సవరణ నెగ్గినప్పుడు ఆర్థికమంత్రి విశ్వనాథంగారు తమకు రు 500 చాలునని గంభీరంగా ఉపన్యసించిన విషయం పాఠకులకు జ్ఞాపకమే. కాని ఇప్పుడు ఆంధ్ర మంత్రులా విషయాన్ని ప్రక్కకు నెట్టి, తమకు రు 1000 జీతం ఉండవలసిందే నన్నారు. ముఖ్యమంత్రి ప్రతిపాదన నెగ్గినట్లు ప్రకటించుకున్నారు.

ప్రతిపక్ష సభ్యులందరూ హాజరు కాని సమయం చూచుకొని తమ పంతం నెగ్గించుకున్నారు.

పోలీసు శాఖకు సంబంధించిన పద్దు చర్చకు వచ్చినప్పుడు వారి జీతాలు, ఎలవెన్సులు హెచ్చించడం ద్వారా లంచగొండి తనాన్ని తగ్గించ వచ్చునని సూచించిన కమ్యూనిస్టు సభ్యుల ప్రతిపాదనను నిరాకరించిన మంత్రి వరేణ్యులు తమ జీతాల విషయం వచ్చే సరికి ఎంత స్వార్థాన్ని ప్రదర్శించుకున్నారో యిది తేట తెల్లం చేస్తుంది.

రానురాను ఆంధ్ర కాంగ్రెస్ మంత్రులు ప్రజల యెదుట ఎంత అపహాస్యం పాలవుతున్నారో, ఎంత నగ్నంగా ప్రజాస్వామ్య సాంప్రదాయాలను కాలదన్నుతున్నారో స్పష్టమవుతోంది. ఇంత చిన్న విషయాల్లో కూడా గవర్నరు నియంతృత్వాధికారాల అండతో పరిపాలన సాగించదలచుకున్న ఆంధ్రమంత్రి వర్గం ఎంతో కాలం అధికారంలో ఉండజాలదనేది స్పష్టం.

విజయవాడ అరెస్టులు

ఆంధ్ర దేశంలో చెప్పుకోదగ్గ పరిశ్రమలు అసలే తక్కువ. ఉన్న పరిశ్రమలైనా సక్రమంగా పని చేస్తున్నాయా అంటే లేదు. కార్మికుల పరిస్థితి మరీ దుర్భరంగా ఉంది. నిరుద్యోగం, ఆకలి బాధతో వేలాది కార్మికులు దుర్భర జీవితం గడుపుతున్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో కొంత మంది మిల్లు యజమానులు చీటికి మాటికీ కార్మికులతో తగాదాపడి, అతి స్వల్పమైన సమస్యలపై వారిని రెచ్చగొట్టడం విచారించవలసిన విషయం.

విజయవాడ కన్యకాపరమేశ్వరి ఆయిల్ మిల్లులో పట్టుమని నలభైమంది కార్మికులు కూడా లేరు. దాదాపు నెల రోజులక్రితం మిల్లులో మేస్త్రీగా పనిచేసే ఒక స్త్రీని యజమానులు ఆ స్థానంనుంచి తొలగించారు. ఈ చర్యను మిగతా కార్మికులు వ్యతిరేకించి నందుకు యజమానులు మిల్లునే లాకౌట్ చేశారు. మొదట కార్మికులందరినీ పనిలో పెట్టుకొని, తగాదా ఉన్నవారి విషయం తర్వాత పరిష్కరించుకోవచ్చునని స్థానిక లేబర్ ఆఫీసరు, అసిస్టెంటు లేబర్ కమిషనర్ చేసిన సూచనైనా యజమానులు గౌరవించకుండా, పట్టుదల వహించారు.

ఈ అవకాశాన్ని తీసుకొని జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు అనుబంధింపబడిన ముఠా కార్మిక సంఘ నాయకులు, స్థానిక కాంగ్రెస్సు నాయకులు కార్మిక ఐక్యతను చీల్చి పోటీ కార్మికుల్ని సప్లయి చేయనారంభించారు. ఎంతో సౌనస్యంతో పరిష్కరింప తగవలసిన యీ సమస్యను మీరు రచ్చకెక్కించారు. చివరకు స్థానికాధికారులచేత 144 సెక్షన్ కూడా యిప్పించి, మొత్తం 51మంది కార్మికుల అరెస్టుకు కారకులయ్యారు.

మిల్లు యజమానులు ఈ కార్మిక విచ్ఛిన్నకుల సలహాలు విని యింతవరకు మూడు వేల రూపాయలు పోటీ కార్మికుల కోసం ఖర్చుపెట్టినట్లు తెలుస్తోంది. లోగడ నలుగురు కార్మికుల్ని పనిలోనుంచి తొలగించడం అక్రమమనీ, వారికీయవలసిన సంవత్సరం జీతం పూర్తిగా చెల్లించాలనీ లేబర్ ట్రిబ్యునల్ చెప్పిన తీర్పు సందర్భంలో కార్మికులు యజమానుల విజ్ఞప్తిని గౌరవించి, అయిదు నెలల జీతంతో సంతృప్తి పొందిన విషయాన్నైనా యజమానులు జ్ఞప్తియందుంచుకోవలసింది.

అలా చేయకుండా కార్మికులమీద కత్తిగట్టడం తమకే హానికరమని వారు గుర్తించాలి. కార్మికోద్యమ విచ్ఛిన్నతే తమ వృత్తిగా పెట్టుకున్న జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకుల వలనగాని, వారికి అండగా ఉంటూ అరెస్టులకు పూనుకున్న పోలీసు అధికారుల వలనగాని తమకు ఉపకారం జరుగుతుందనుకోవడం పొరబాటని హెచ్చరిస్తున్నాం.

ఇప్పటికైనా మిల్లు యజమానులు ఈ కార్మిక విచ్ఛిన్నకుల సలహాలు మానుకొని, ఈ సమస్యను సుహృద్భావంతో పరిష్కరించి బజట్లు చూడమని కోరుతున్నాం.

ఈ సందర్భంలో పోలీసు అధికారుల నిర్బంధ చర్యను నిరసించకుండా ఉండజాలం. ఒక వైపు కార్మికులందరినీ పనుల్లోకి తీసుకోవలసిందని అసిస్టెంటు లేబర్ కమిషనర్ చేసిన సూచనను అమలు జరిపించడంలో ఎట్టి శ్రద్ధ చూపని పోలీసు అధికారులు శాంతియుతంగా పికెటింగ్ చేస్తున్న కార్మికుల్ని "శాంతి భద్రత" పేరుతో అరెస్టుచేయడం క్షంతవ్యంకాదు.

అరెస్టు చేయబడిన 51 మందినీ వెంటనే విడుదల చేసి, 144 వ సెక్షన్‌ను రద్దుచేయవలసిందని బహిరంగ సభలో చేయబడిన తీర్మానాన్ని విజయవాడ పౌరులు, కార్మికులు బలపరుస్తారని, కాంగ్రెసు ప్రభుత్వపు కార్మిక వ్యతిరేక వైఖరిని నిరసిస్తామని ఆశిస్తున్నాం.

144 సెక్షన్ రద్దుచేసి కార్మికుల్ని విడిచిపెట్టాలి

కన్యకాపరమేశ్వరి ఆయిల్ మిల్లు లాకౌట్ సందర్భంలో బహిరంగసభ డిమాండు

విజయవాడ, జనవరి 10

కన్యకాపరమేశ్వరి ఆయిల్ మిల్లు లాకౌట్ సందర్భంలో 144వ సెక్షన్‌ను ధిక్కరించారనే ఆరోపణపై నిన్న పోలీసులు 51 మంది కార్మికుల్ని అరెస్టు చేయడం అక్రమమని, వెంటనే వారందరినీ విడుదల చేయాలని కోరుతూ బహిరంగ సభలో తీర్మానింపబడింది. పోటీ కార్మికులచేత పని సాగించడానికి తోడ్పడే జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకుల విచ్ఛిన్నకర చర్యల నిరసించబడినవి.

నిన్న మధ్యాహ్నం కన్యకాపరమేశ్వరిమిల్లు లాకౌట్ సందర్భంలో అధికారులు ప్రకటించిన 144 వ సెక్షన్ ప్రకారం మిల్లుచుట్టూ 4 ఫర్లాంగుల దూరంలో 5 గుమిగూడే ఎక్కువ మంది ఒకచోట సమావేశం కాకూడదు. ఊరేగింపులు జరపకూడదు. ఈ ఉత్తరవులు ధిక్కరించారనే ఆరోపణపై మొదట 30 మంది కార్మికులు, తర్వాత మరో 21 మంది కార్మికుల అరెస్టు చేయబడ్డారు. వీరిలో 10మంది స్త్రీలు-చంటిబిడ్డల తల్లులతో సహా ఉన్నారు ప్రస్తుతం వీరంతా స్థానిక సబ్ జైలులో నిర్బంధింపబడి యున్నారు.

బహిరంగసభ

ఈ చర్యను నిరసించడానికి నిన్న సాయంత్రం 6 గంటలకు గాంధీ పార్కులో బహిరంగసభ జరిగింది. రాష్ట్ర రెడ్ యూనియన్ కాంగ్రెస్ సహాయ కార్యదర్శి శ్రీ జోస్యభట్ల సత్యనారాయణగారు ప్రభుత్వ కార్మిక విధానాన్ని నిరసిస్తూ ఉపన్యసించారు. స్థానిక ఫ్యాక్టరీ లేబర్ యూనియన్ కార్యదర్శి శ్రీ కొత్త సీతారామాంజనేయులు, రాష్ట్ర రెడ్ యూనియన్ కాంగ్రెసు కోశాధికారి శ్రీ బూరాడ సీతారామగారు కన్యకా పరమేశ్వరి ఆయిల్ మిల్లు యజమానుల నిరంకుశ చర్యలను ఖండించారు వారికి అండగా వున్న స్థానిక ముఠాకార్మిక సంఘ అధ్యక్షులు పైన అప్పలస్వామి స్థానిక కాంగ్రెసు నాయకులు మరియు పోటీ కార్మికులు వగైరాలు పోటీ కార్మికుల్ని పని పడడానికి చేసే ప్రయత్నాలను నిరసించారు. మిల్లు యజమానులు కార్మికులందరినీ పనిలో పెట్టుకోవాలని అసిస్టెంటు లేబర్ కమిషనర్ చేసిన సూచనను యజమానులు ధిక్కరించి నేటి ఉద్రిక్త పరిస్థితికి కారకులయ్యారని నష్టపోయారు. ప్రభుత్వం కంటుకే, అరెస్టుచేయబడిన 51 మందినీ బేషరతుగా విడుదలచేసి 144వ సెక్షనును వెంటనే రద్దు చేయవలసిందనీ యజమానులు కార్మికులందరినీ పనుల్లో పెట్టుకోవాలని సభలో ఏకగ్రీవంగా తీర్మానింపబడింది.

వివిధ సంఘాల విరాళాలు

శ్రీ కన్యకాపరమేశ్వరి ఆయిల్ మిల్లు లాకౌట్ సందర్భంలో వివిధ సంఘాలు యిచ్చిన విరాళాల వివరం ఈ కింద ఇవ్వబడింది

పి. డబ్ల్యు. డి. వర్కర్సు యూనియన్ 86-0-0, ఆంధ్ర సిమెంటు ఫ్యాక్టరీ వర్కర్సు 86-0-0. క్రిస్ వర్కర్సు 25-0-0, పోస్టల్ వర్కర్సు 8 0-0, ఫ్యాక్టరీ వర్కర్సు 49-0-0, మహిళా సంఘం 5.0.0, యువజన సంఘాలు 18-9-3 ఆర్. వి. టి. ఆర్. శర్మ హుండీద్వారా వసూళ్లు 117-8.6, ఇతర విరాళాలు 42-0 0, వివిధ పేటల యువకులు, మహిళలు వసూలు చేసిన విరాళం 149 రేళ్లు.

తగాదా వెంటనే పరిష్కరించాలి

వివిధ సంఘాల ఆభ్యర్థన

విజయవాడ, జనవరి 9

విజయవాడ మహిళా సంఘం కార్యకర్తలు 8 వ తేదీన సమావేశమై స్థానిక నూనె మిల్లులో కార్మికులను, ముఖ్యంగా 15 సంవత్సరాలుగా పని చేస్తున్న రాయిడి నూకమ్మ అనే మేస్త్రీని తొలగించినందుకు నిరసన తెలియజేశారు. కార్మికుల నందరిని పనిలో పెట్టుకోకుండా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు

ఫ్యాక్టరీ కార్మికుల పోరాటానికి సహకారంగా 48½ శేర్లు బియ్యం రు 5 లు నగదు వసూలు చేసి ఇచ్చారు.

గుడ్లవల్లేరు సెంటరు ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్ హెచ్చరిక

విజయవాడలోని కన్యకాపరమేశ్వరి నూనె మిల్లు కార్మికుల అక్రమ తొలగింపును నిరసిస్తూ కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు సెంటరు ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్ వారు సమావేశమై తీర్మానించారు. లేబర్ ఆఫీసర్ సలహా మన్నించి యజమానులు కార్మికులను వెంటనే పనిలో చేర్చుకోవాలని పోటీ కార్మికులతో కార్మికులకు ద్రోహం చేస్తున్న సుబ్బారావు అప్పలస్వామి, రెడ్డి పల్లి సూర్యనారాయణ, ఆకుల రామయ్య గార్ల చర్యలను ఖండించారు.

కృష్ణాజిల్లా ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్ కార్యదర్శి విజ్ఞప్తి

కృష్ణాజిల్లా ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ వేమూల బిల్లి హనుమంతరావుగారు ఒక ప్రకటన చేస్తూ జిల్లాలోని ఫ్యాక్టరీ కార్మికులు, తదితర కార్మిక సంఘాలు కన్యకాపరమేశ్వరి మిల్లుకార్మికుల పోరాటానికి నైతిక, భౌతిక సహాయం అందజేయవలసి దని విజ్ఞప్తిచేశారు.

లేబరు కమిషనరు, లేబరు ఆఫీసర్లు యిచ్చిన సలహాలను యజమానులలో సిఫార్సుచేసి, బ్రాతశాలకంగా యిచ్చిన హామీని ఉల్లంఘించారని, ప్రభుత్వం వెంటనే తగు చర్య తీసుకొని కార్మికులందరినీ పనిలోకి తీసుకొనేటట్లు చేయవలసిందనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

పాకిస్తాన్‌కు 20 కోట్ల డాలర్ల సహాయం

రెండు నెలలలో అందుతుందట!

అంకారా, జనవరి 6

భారత దేశం అనుమతి తెలియజేయకుండా అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ పాకిస్తాన్‌కు 20 కోట్ల డాలర్ల సైనిక సహాయాన్ని మంజూరు నిశ్చయించాడని టర్కీ మంత్రులు ప్రకటించిన వార్తను పాకిస్తాన్ రాయబార కార్యాలయం గత రాత్రి ప్రకటించింది.

అమెరికా అధికార ప్రకటన త్వరలోనే వస్తుందనీ, సహాయం రెండు నెలల్లో పాకిస్తాన్‌కు చేరుతుందనీకూడా పాకిస్తాన్ రాయబార కార్యాలయ సమాచార కరపత్రం తెలియజేసింది.

అయితే పాకిస్తాన్ రాయబార్యాలయం కేవలం తెలియజేస్తూ తానేవిధంగా వ్యాఖ్యానించజేయలేదన్నాడు.

పులివెందుల

కడపజిల్లా పులివెందుల తాలూకా కేంద్ర ఎస్. జి. వో. సంఘ సమావేశం ఇటీవల తాలూకా కన్వీనరు ఆఫీసరు శ్రీనివాసాచారిగారి అధ్యక్షతన జరిగింది. నూతన కార్యవర్గం ఎన్నిక జరుపబడింది.

కీన్యాలో పోలీసు కాల్పులు

12 మంది మరణం

నైరోబీ, జనవరి 7

కీన్యా సైనికులు పోలీసులు ఆఫ్రికావారులపై కాల్పులు సాగించగా 12 మంది మరణించారు. అనేకులు గాయపడ్డారు. సైనికులకు పోలీసులకు నష్టం వాటిల్లలేదు. ఆఫ్రికన్లను కీన్యాసైనికులకు మధ్య ఘర్షణ జరిగిందని అధికారులంటున్నారు. ఒక పెద్ద ప్రాంతం చుట్టుముట్టి కాల్పులేక ఆఫ్రికా స్త్రీపురుషులను సోదా చేస్తున్నారు. కొంతమందిని డిటైన్ చేశారు.

బ్రిటిష్ గయానా రాజ్యాంగ కమిషన్ బహిష్కరణ

పీపుల్సు ప్రోగ్రెసివ్ పార్టీ తననిశ్చయం మార్చుకోవాలట

జార్జిటౌన్, జనవరి 8

బ్రిటిషు గయానాలో విచారణ జరుపుతున్న రాజ్యాంగ కమిషన్‌ను బహిష్కరించాలని, పీపుల్సు ప్రోగ్రెసివ్ పార్టీ చేసిన నిర్ణయం అది మార్చుకోవాలని, కమిషను సాక్ష్యం తీయాలని సేరు సర్ శేమ్యుల్ బర్ట్‌సన్ కోరారు.

బహిష్కరణ నిశ్చయాన్ని భారత ఖండంలో పర్యటించుతున్న మా జీ ప్రధాని చేడీ జగన్, విద్యాశాఖామంత్రి బర్నామ్ ఆమోదించారు.

రాబర్ట్‌సన్ రాజ్యాంగ విచారణ కమిషన్‌కు అధ్యక్షులు. ఈ కమిషన్‌లో ముగ్గురు సభ్యులున్నారు. బ్రిటిషు గయానా రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి దారితీసిన పరిస్థితులను ఈ కమిషన్ విచారించుతుంది.

పశ్చిమ ఏడెన్‌లో బ్రిటిష్ కుట్రలు

లండన్, జనవరి 7

పశ్చిమ ఏడెన్ రక్షణప్రాంతంలోని ఎడారి భూములు ఆబ్ సాయకులు తమ ప్రాంతాలను ఒక ఫెడరేషన్‌గా ఏర్పరచడానికి బ్రిటిష్ ప్రభుత్వం బ్రిటిష్‌ను నిందించింది.

కెయిరోలోని యేమెన్ సంతతి సయ్యద్ అలీ జహమ్మద్, తాబట్ బడేకాంగ ఉపమంత్రికి, ఆబ్‌లీగ్ కార్యదర్శికి ఈ విషయమై ఫిర్యాదు చేశాడు. బ్రిటిష్, యేమెన్‌ల మధ్య ఉన్న ఒడంబడికను ఉల్లంఘించి, నిరాయుధులైన ప్రజలపై బ్రిటిష్ దౌర్జన్య కృత్యాలు చేస్తున్నదని ఇదు తెలియజేశాడు. దానికి తాము బ్రిటిష్‌కు అనుమతి తెలియజేశామని, అరబ్ లీగ్‌లకు ఫిర్యాదుచేశామనికూడా తెలియజేశాడు. శనివారం సమావేశమవుతున్న అరబ్‌లీగ్ ఈ విషయం చర్చించాలని కూడా ఇతడు కోరాడు.

యేమెన్ ప్రభుత్వంపంపిన అనుమతి లేఖను బ్రిటిష్ ప్రభుత్వం తిరస్కరించింది. తాము ఈ ప్రాంతంలోని ప్రజలపై దౌర్జన్యం చేస్తున్నదన్న వార్త అబద్ధమని ఒక బ్రిటిషు అధికారి తెలియజేశాడు.

ఆంగ్లో-యేమెన్ ఒడంబడిక బ్రిటన్‌చే ఉల్లంఘన

లండన్, జనవరి 7

బ్రిటన్-యేమెన్ ప్రభుత్వాల ఒడంబడికను యేమెన్‌లోని కొంతభాగాన్ని విడదీయాలని ప్రయత్నించుతోందని బ్రిటన్‌ను యేమెన్ నిందించింది.

యేమెన్ రాయబార కార్యాలయం ఒక పత్రికా ప్రకటనలో ఇలా తెలియజేసింది.

"1934 నాటి ఆంగ్లో-యేమెన్ సంధినీ, 1951 సంధినీ ఉల్లంఘించి బ్రిటిష్ ప్రభుత్వం రెండు విశాల ప్రాంతాలను సైన్యాలను పంపింది. ఇది ప్రజల అభీష్టానికి విరుద్ధంగాను, సాయుధ బలంతోను జరిగింది."

అరేబియా ద్వీపకల్పంలో యేమెన్ ఏడెన్ రక్షణప్రాంతానికి మధ్య జరిగిన 1934 సంధి నిర్ణయించింది.

నల్లగొండ సెషన్సు కోర్టులో సర్వేపల్లి హత్యకేసు రద్దు

శ్రీ కవిడె సోమయ్యగారు నిర్దోషియనితీర్పు

హైదరాబాద్, జనవరి 7

భువనగిరి తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త శ్రీ కవిడె సోమయ్యగారిపై నల్లగొండ సెషన్సు కోర్టులో సర్వేపల్లి హత్య కేసు 28, 29 డిసెంబరు తేదీలలో విచారణ జరిగింది. సాక్ష్యాధారం లేనందున, మొదటి రిపోర్టులో పేరు లేనందున సోమయ్యగారు నిర్దోషియని సెషన్సు జడ్జి యం. ఏ. ఫారూఖిగారు 29 వ తీర్పునిచ్చారు. సోమయ్యగారు వేరే కేసులో 1½ నెలల శిక్షలో వుండగా విడుదల కాలేదు.

శ్రీ ఎన్ సత్యనారాయణరెడ్డి, బి. ఎ. బి. ఎల్. గారు సోమయ్యగారి తరఫున వాదించారు.

శ్రీ కొమ్మిడి సత్తిరెడ్డి గారిపై హత్యకేసు కొట్టివేత

శ్రీ కొమ్మిడి సత్తిరెడ్డిగారు రామన్నపేట తాలూకా ప్రజానాయకుల్లో ఒకరు. వీరు అరెస్టు కాగానే 3 హత్యా నేరాలు మోపి భువనగిరి తాలూకా కోర్టులో నడిపారు.

ఈ మూడు కేసుల్లోనుండి సర్వేపల్లి హత్య నేరం నిరాధారమని డిసెంబరు 29 వ తేదీన కొట్టివేశారు. మిగతా రెండు కేసులు నల్లగొండ సెషన్సుకోర్టుకు కమిట్ చేయబడినవి.

యేమెన్ ప్రభుత్వ అసమ్మతి

పశ్చిమ ఏడెన్‌లో బ్రిటిష్ దౌర్జన్యాలకు

లండన్, జనవరి 7

దక్షిణ అరేబియా రక్షణ ప్రాంత ప్రజలను భయపెట్టి వారిని ఒక ఫెడరేషన్‌గా ఏర్పరచడానికి బ్రిటిష్ ప్రయత్నించుతోందని యేమెన్ ప్రభుత్వం బ్రిటిష్‌ను నిందించింది.

కెయిరోలోని యేమెన్ సంతతి సయ్యద్ అలీ జహమ్మద్, తాబట్ బడేకాంగ ఉపమంత్రికి, ఆబ్‌లీగ్ కార్యదర్శికి ఈ విషయమై ఫిర్యాదు చేశాడు. బ్రిటిష్, యేమెన్‌ల మధ్య ఉన్న ఒడంబడికను ఉల్లంఘించి, నిరాయుధులైన ప్రజలపై బ్రిటిష్ దౌర్జన్య కృత్యాలు చేస్తున్నదని ఇదు తెలియజేశాడు. దానికి తాము బ్రిటిష్‌కు అనుమతి తెలియజేశామని, అరబ్ లీగ్‌లకు ఫిర్యాదుచేశామనికూడా తెలియజేశాడు. శనివారం సమావేశమవుతున్న అరబ్‌లీగ్ ఈ విషయం చర్చించాలని కూడా ఇతడు కోరాడు.

యేమెన్ ప్రభుత్వంపంపిన అనుమతి లేఖను బ్రిటిష్ ప్రభుత్వం తిరస్కరించింది. తాము ఈ ప్రాంతంలోని ప్రజలపై దౌర్జన్యం చేస్తున్నదన్న వార్త అబద్ధమని ఒక బ్రిటిషు అధికారి తెలియజేశాడు.

ఇరాక్ మంత్రుల రాజీనామా

మార్షలాకు నిరసనగా

బాగ్దాద్, జనవరి 8

బస్రాలో ఇరాక్ మార్షల్లా కొనసాగుతున్నందుకు అసమ్మతిగా ఇరాక్ ప్రభుత్వంలోని ఇద్దరు మంత్రులు రాజీనామానిచ్చారు. మార్షల్‌లా ఉపసంహరించుకొంటే తమ రాజీనామాలను కూడా వారు ఉపసంహరించుకొంటారని తెలియజేశారు. ప్రస్తుతం వారి రాజీనామాలను ప్రభుత్వం అంగీకరించదని తెలుస్తోంది.

భారతీయవ్యతిరేకత ఆందోళనకు రీ ముఠా సన్నాహాలు

సియోల్, జనవరి 8

సియోల్ నగరంలోను, ఇతర కేంద్రాల్లోనూ పెద్ద పెద్ద బహిరంగ సభలు, ప్రదర్శనాలు, జపిపి ఖైదీల విషయంలో భారత కాపుదలనేత అనుసరిస్తున్న వైఖరికి వ్యతిరేకంగా ఆందోళన జరుప కలసిందని ఇక్కడి సింగ్మన్‌రీ అనుకూలపార్టీలు ప్రకటించేశాయి. జనవరి 22 అర్ధరాత్రి తరువాత మిగిలిఉన్న ఖైదీల నందర్నీ విడుదల చేయవలసిందిగా తీర్మానాలు చేయాలని ఆదేశించాయి.

జనవరి 22 తరువాత ఖైదీల నందర్నీ స్వాధీనం చేసుకోవడంగురించిన ప్లానులన్నీ పూర్తి అయ్యాయనీ, ఐ. రా. స పక్షపు సర్వసేనాని జనరల్ హాల్ బాటిన ఆమోదించాడనీ, కొరియాలోని అమెరికన్ సేనాని జనరల్ టేలర్ తేదీ ప్రకటించాడు. ఈతేదీకూడా అతను సింగ్మన్‌రీతో రహస్య సంభాషణలు జరిపాడు.

నిర్బంధ సైనిక సమీకరణకు గడువు, తమకు పరిమితి పెంచేందుకు సింగ్మన్‌రీ ప్రభుత్వం నిశ్చయించింది,

తొమ్మిదు

విశాలాంధ్రకు సరిహద్దుల నిర్ణయసంఘం

మహాశయా!

నేనున్ను, శ్రీ కొత్వశెట్టి రామమూర్తిగారున్ను ఆంధ్ర ప్రభుత్వమును ప్రార్థించిన రీతిని విశాలాంధ్ర సేకరణకు వెంటనే ఒక సంఘం నియమించుటకు 2.1.54 వ తేదీ మంత్రి మండలి నిశ్చయించినందుకు మిక్కిలి సంతోషించితిమి. మా ప్రయత్నం ఫలించింది. రాష్ట్రం నలుమూలల వివిధ రాష్ట్రాలలో చిక్కుకుపోయిన ఆంధ్ర ప్రాంతాలవారి కిది మహదానందకరము.

ఈ సమస్యతో సంబంధించిన వివరాలు సేకరించడానికి ఇప్పటి నుండే ఆయా ప్రాంతాలవారు గట్టి ప్రయత్నం చేసి సిద్ధపడవలసిన మనవిచేయుచున్నాను.

ఇట్లు,
ప్రహరాజ సన్యాసిరాజు,
గణపుర్రం (ఒరిస్సా),
మరాం: విజయవాడ 5-1-54

కార్మికుల నికృష్ట జీతాలు

భవశేశ్వరం పి. డబ్ల్యు. డి. కార్మికసభలో విమర్శ

భవశేశ్వరం, జనవరి 8

భవశేశ్వరం పి. డబ్ల్యు. డి. వర్కర్సు పాపుకు ఎదురుగానున్న మైదానంలో వర్కర్సు పాపు కార్మికుల "కనీస కోర్కెల వారం" సందర్భంలో 7 వ తేదీన జరిగిన సమావేశానికి రాజమండ్రి పట్టణ కేంద్ర ట్రేడు యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ పాలకోడేటి సూర్యప్రకాశరావు బి. ఏ. గారు అధ్యక్షత వహించారు.

పి. డబ్ల్యు. డి. వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ ఎ. వి. రమణయ్య సమావేశానికి హాజరయిన రాజమండ్రి పట్టణ ట్రేడుయూనియన్‌ల ప్రతినిధులను ఆహ్వానిస్తూ, కార్మికుల కనీస కోర్కెల విషయంలో ప్రభుత్వానికి పంపిన మెమొరాండంలోని కోర్కెలను వివరించారు. గోదావరి వరదల అనంతరం పనివారికిచ్చిన రుదుసులు జీతంలోద్వాన్సునుబోనసగా ఇవ్వాలని, జీతగాళ్ళకు తిరిగి పేటీలివిత పరిజామాన్నను పంచివలసిందని, కనిష్ట జీతాలలోని తేడాల మూడు సంవత్సరాల బకాయిని పనిమీద యితర పూళ్ళకు వెళ్ళినప్పుడు పనివారికి కాలసిన బేటా, ఓవర్‌టైము బకాయిలు వెంటనే చెల్లించాలని, ఇంటిఅద్దె అలవెన్సు చెల్లించాలని అందులో కోరినట్లు తెలియజేశారు.

వైకోర్కెలను బలపరుస్తూ సదరన్ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ రాజమండ్రి బ్రాంచి కార్యదర్శి శ్రీ జి. సూర్యరాజుగారు, తూర్పు గోదావరి జిల్లా రైతు సంఘం కార్యదర్శి శ్రీ దోకిపూడి ధర్మారావుగారు, అల్యూమినియం వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ పెరెడ్డ సూర్యనారాయణగారు, రాజమండ్రి మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ ఏలూరి సూర్యారావుగారు, రిక్షా పనివారల యూనియన్ కార్యదర్శి శ్రీ అప్పలరాజుగారు మాట్లాడారు.

అధ్యక్షులు శ్రీ ప్రకాశరావుగారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యం కింద పనిచేస్తున్న డి. డబ్ల్యు. డి. వర్కర్సు పాపు కార్మికుల, ఆంధ్ర పేపరుమిల్లు కార్మికుల జీతాలు చాల స్వల్పంగా వుండటాన్ని నిరసిస్తూ, ప్రభుత్వం పని వారల కోర్కెల విషయంలో జారీ చేసిన జి. ఓలను వెంటనే అమలు పర్చాలని, పి. డబ్ల్యు. డి. కార్మికులు తమ న్యాయమైన కోర్కెల సాధన విషయంలో చేసే ఆందోళనకు రాజమండ్రిలోని ట్రేడు యూనియన్‌ల సహకారం తప్పక వుంటుందని అన్నారు.

ప్రభుత్వంకు చుట్టిన పనివారల కనీస కోర్కెల మెమొరాండాన్ని వెంటనే అమలు పర్చాలని ప్రకటించిన తీర్మానము ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

(ఇ. వి.)

అప్రికాకు లిటిల్‌టన్ ప్రయాణం

రాజ్యాంగ పరిస్థితులను విచారించడానికట

లండన్, జనవరి 8

ఉత్తర రొడేషియా, నైరేయాలలోని రాజ్యాంగ పరిస్థితిని విచారించడానికని, బ్రిటిషు కలనిమంత్రి ఆలివర్ లిటిల్‌టన్ విమానంలో ఆ ప్రదేశాలకు బయలుదేరాడు.

నూతనంగా ఏర్పరచిన కేంద్ర ఆఫ్రికా ఫెడరేషన్‌లో ఒక భాగమయిన రొడేషియాలో లిటిల్‌టన్ ఒక వారం రోజులుంటాడు జనవరి 18 న లాగోస్‌లో నైరేయా రాజ్యాంగసభకు అధ్యక్షత వహించుతాడు.

"ఉత్తర రొడేషియాలో రాజ్యాంగ పరిస్థితినిగురించి అధికార యూరోపియన్ సభ్యులతోను, ఆఫ్రికన్ సభ్యులతోను చర్చిస్తాను" అని లిటిల్‌టన్ తెలియజేశాడు.

ఖైదీ హంతకులపై సైనిక విచారణ

శాంతినగర్, జనవరి 8

కొరియా యుద్ధఖైదీ శిబిరంలో జరిగిన హత్యల సందర్భంలో అరెస్టు చేయబడిన వారిపై భారత సైనిక కోర్టు విచారణ నిన్నటి నుంచి ప్రారంభమయింది.

88వ శిబిరంలో ఇలాంటి ఒకహత్య జరగడానికి అరగంటముందు తప్పించుకొని, మూర్పిడికి గురిన ఒక ఖైదీ సాక్షమిచ్చాడు.

తాను, మరి నలుగురూ, మూర్పిడికి గురాలని మొదటినుంచీ అనుకుంటూ వచ్చామనీ, కాని తమ కెన్నడూ అవకాశం చిక్కలేదనీ అతనన్నాడు. మిగిలిన నలుగుర్నీ చాంగ్ ఏజంట్లుతరువాత చంపేశారు.

ఒక ఖైదీకి చాంగ్ ఏజంట్లు గొంతు నులిమి చంపడాన్ని కళ్లారా చూచిన మరి ఇద్దరు ఖైదీలుకూడా సాక్ష్యం చెప్పారు.

బళ్లారి జైళ్లలో రాజకీయ ఖైదీల నిరాహార దీక్ష

జనవరి 6 నుండి

బళ్లారి, జనవరి 8

ఇక్కడి సెంట్రల్ జైలులోనున్న ఇరువై మంది, పల్లకోన బాంబు కేసుకు సంబంధించిన ఖైదీలు తమ విడుదల వెంటనే రాజమండ్రి సెంట్రల్ జైలుకు మార్చాలని, రాజకీయ ఖైదీలుగా గుర్తించాలని డిమాండు చేస్తూ మొన్నటినుండి నిరాహారదీక్ష సాగిస్తున్నారని తెలుస్తోంది. (ఇ. వి)

అగ్నేయ ఆసియా ప్రధానుల సభ

తాము పాల్గొనమని పాకిస్తాను జవాబు?

కరాచీ, జనవరి 8

ఆగ్నేయ ఆసియా ప్రధాన మంత్రుల సభలో పాక్-అమెరికా సైనిక సంధిని గురించి ప్రస్తావించేటట్లయితే తాము సభలో పాల్గొనజాలమని పాకిస్తాన్ ప్రభుత్వం సింహళ ప్రధానికి తెలియజేసిందని కొలంబోలో ప్రకటించబడిన వార్త ఇంకా ధృవపడలేదు.

ఈ విషయమై తనకేమీ భోగట్టా తెలియదని కరాచీలోని సింహళ హైకమిషనర్ తెలియజేశాడు. ఈమధ్య జాఫ్రానే పాకిస్తాన్ ప్రభుత్వం సింహళానికి జవాబు పంపిందని కొలంబోలో ఒక వార్త ప్రచురించబడింది.

క్రెమ్లిన్

మూడుకోట్ల రూపాయలు విలువచేసే పొగాకు నిల్వలు

విడుదలకు ప్రభుత్వం పూనుకోవాలని వినతి

ఏలూరుపేట, జనవరి 6

ఆంధ్రటుబాకో ట్రేడర్సు సిండికేటు కార్యకర్త సభ్యులు శ్రీ కృష్ణం వెంకటేశ్వర్లుగారు యిలా వ్రాస్తున్నారు.

గుంటూరు జిల్లాలో ప్రధాన పు వ్యాపారపు వంటు అయిన పొగాకు వ్యాపారపు స్థభించి ఎంతో క్లిష్టంగా యున్నది. రైతుల వద్ద మధ్యతరగతి వ్యాపారస్తులవద్ద సుమారు 8 కోట్ల రూపాయలు విలువచేసే పొగాకు నిల్వలు వుండి పోయాయి. దాంతో ఆర్థిక దుస్థితి నుండి గట్టెక్కే మార్గం కానరాక రైతులు, వ్యాపారస్థులు అయోమయ పరిస్థితిలో యున్నారు. రష్యాదేశముతో మనదేశమునకు కుదిరిన వ్యాపార ఒడంబడికలో పొగాకును చేర్చారనే వార్త కొంత ఆశకలిగించినదిగాని అది ఎప్పటి నుండి అమలు జరుగుతుందో తెలియదు.

అక్కడక్కడ వినవస్తోన్న వార్తలను బట్టిచూస్తే దాదాపు 4 మాసాలలో పలు మన పొగాకును రష్యా ఖరీదు చేయటం అంటూ జరగదని అర్థమైనా 1954 నుండి పంటు మాత్రమే కొంటారని తెలుస్తున్నది. దీనిబట్టి చూస్తే ఇప్పుడున్న పొగాకు నిల్వలు విడుదల అవుతాయనే ఆశ ఏమి కనిపించటంలేదు.

కాగా హంగేరి మన దేశపు పొగాకు నిల్వలను ఖరీదు చేసే వుద్దేశ్యముతో యున్నది. గాని సరాసరి మామూలు వ్యాపారస్థులే హంగేరితో వ్యాపారం చేసే దానికి చిక్కులున్నాయి. దీనికి కారణం హంగేరి మన పొగాకును డబ్బుకు గాక వస్తుమార్పిడికి మాత్రమే తీసుకోగలుగుతుంది. అందుకు మన ప్రభుత్వం అనుమతించటంలేదు.

ఇకపోతే మన సరుకులకు హంగేరి వారిచేత ఎల్. సి. ఓపెన్ చేయించి వారి సరుకులకు మనము యల్. సి. ఓపెన్ చేయాలి. ఇక్కడ సామాన్య వ్యాపారస్తులకు యల్. సి. ఓపెన్ చేసే ఆర్థికస్తోమత లేదు.

అదీగాక వాళ్ళసరకును దిగుమతి చేసుకోవాలంటే దిగుమతి లైసెన్సు వుండాలి. అలైసెన్సున్న బొంబాయి ఢిల్లీ వ్యాపారస్థులను కలుసుకుంటే వాళ్లు హంగరీ సరుకును దిగుమతి చేయించిపెట్టేందుకు నూటికి 15/- కమీషన్ అడుగుతున్నారు. కాబట్టి ఇన్ని చిక్కులతో మామూలు వ్యాపారస్తులకు యీ వ్యాపారం ఆచరణలో సాధ్యపడదు.

ప్రస్తుత దుస్థితినుండి రైతులు, వ్యాపారస్తులు బైటపడదలచియుంటే ప్రభుత్వమే ఇప్పుడున్న పొగాకు నిల్వలను ఖరీదుచేసి వుద్దేశ్యమైన రేట్లుకుకొని హంగరీలో వస్తు మార్పిడి పద్ధతిపైన యీ సరుకు ఎగుమతి చేసి అక్కడ నుండి మనకు కావలసిన సరుకులను తెప్పించుకోవటం తప్ప వేరే గత్యంతరం కనుపించటం లేదు. కాబట్టి ఆంధ్ర ప్రభుత్వము వారు దీనిని వెంటనే కార్య రూపములో పెడతారని, ఆశిస్తూన్నాను. కానన సభ్యులందరు, ముఖ్యముగా గుంటూరు జిల్లానుండి ఎన్నికైన శాసన సభ్యులు యీ విషయంలో శ్రద్ధ వహించి ప్రభుత్వంతద్వారా వెళ్ళిపరిస్థితులను వివరించి ప్రభుత్వం వెంటనే పూను కొనేలా చేస్తారనిఆశిస్తున్నాను.

పొగాకు కనీసధరలు సలహాసంఘ నిర్ణయాలు

గుంటూరు, జనవరి 8

గుంటూరు పొగాకు కనీస ధరల నిర్ణయ సలహాసంఘం జనవరి 4వ తేదీన గుంటూరుజిల్లా కలెక్టరు అధ్యక్షతన సమావేశమై 1953-54 సీజనుకు బారెక్ జర్జీయా పొగాకు కనీస ధరలను నిర్ణయించారు.

ఈ కమిటీ సభ్యులు 7 గురు, ఆహ్వానితులు 4 గురు సమావేశానికి హాజరై కారు. ఈసంవత్సరం బారెక్ జర్జీయా పొగాకు వ్యవసాయానికిగాను ఎకరానికి రు 652/- లు ఖర్చవుతుందని 8 గ్రేడ్లలోను యీ దిగువ చూపిన నిష్పత్తిలో సరుకు తయారవుతుందని లెక్కల ప్రాతిపదికపై సమావేశానికి అధ్యక్షతవహించిన కలెక్టరు యీదిగువ కనీస ధరలను ప్రకటించారు.

గ్రేడ్	దిగుబడి నిష్పత్తి	కనీసధర పౌ 15 రు.	అ.	పై
1.	20%	1	12	0
2.	20%	1	8	0
3.	25%	1	4	0
4.	—		—	
5.	15%	0	12	0
6.	10%	0	4	0
7.	5%	0	2	0
8.	5%	0	2	0

ఈ ప్రతిపాదనను కమిటీ ఆమోదించింది. 1953-54 సీజనుకు పై ధరలు పొగాకు కనీసధరలుగా ప్రకటించబడింది.

కృష్ణాడెల్టాలో దాళ్వా సాగు

కర్నూలు, జనవరి 8

కృష్ణాడెల్టాలో దాళ్వా సాగుచేయడానికి అనుమతించుతూ ఆంధ్రప్రభుత్వం 28-12-53 తేదీన ఆర్డరు జారీచేసింది. ప్రభుత్వం ఈ సమస్య కివ్వవలసినంత ప్రాధాన్యతను యిచ్చకపోవడం వల్ల యింతవరకూ ఈ విషయం రైతాంగం దృష్టికి తీసుకురాబడనే లేదు. గజెటు ప్రకటనలుగాని, గ్రామాలలో టముకుల ద్వారా రైతాంగానికి తెలియజేయడం గాని ఇంతవరకు జరగనేలేదు. ఇందుకు బాధ్యతంతా రెవిన్యూ డిపార్టుమెంటుదని పబ్లిక్ వర్క్సు శాఖ తాత్సారం చేస్తున్నారు. ఉన్న నీటిని పూర్తిగా వినియోగించుకోవడంగాని, అనుకున్నంత విస్తీర్ణంలో దాళ్వాసాగు జరుపుకోవడంగాని ఈ సంవత్సరం జరగకపోవచ్చని అధికారుల అభిప్రాయపడుతున్నారు. (వి. వి.)

కృష్ణానదిపై రెగ్యులేటరు బ్రిడ్జి

నిర్మాణానికి ప్రభుత్వపు జాగు

కర్నూలు, జనవరి 8

కృష్ణానదిపై విజయవాడవద్ద రెగ్యులేటరు - బ్రిడ్జి నిర్మాణానికవసరమైన సాంకేతిక అనుమతి ఇంకా కేంద్ర ప్రభుత్వంనుంచి రాలేదు. మొదట్లు పిలుస్తున్నా, నిర్మాణం వెంటనే మొదలు పెట్టడానికి కావలసిన సిబ్బందిని ఆంధ్ర ప్రభుత్వం మంజూరు చేయలేదు.

తోగడ అనుకున్నట్లు జనవరి 9 న శ ఖుష్రూపాష జరిపే ప్రయత్నం విరమింపబడింది. దేశంలోని నదీ జలాల వినియోగ స్కీములలో కృష్ణపై నిర్మింపనున్న రెగ్యులేటరు ఒక ప్రముఖ ప్రాజెక్టుగా పరిగణింపబడుతున్నది. కాబట్టి దీని శంఖుస్థాపనకు రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్‌గాని, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూగాని స్వయంగా రావాలని అభిప్రాయపడుతున్నారట. ఈ నెలాఖరున గాని, ఫిబ్రవరి నెల మొదటివారంలో గాని ఈ స్కీముకు శంఖుస్థాపన జరగవచ్చును.

ఈ స్కీమును "కృష్ణాబ్యారేజస్కీం" అని నామకరణం చేస్తారని తెలుస్తోంది. (వి. వి.)

అగ్ని ప్రమాదం

నాగాయలంక, జనవరి 6

దిని తాలూకా నాచుగుంట గ్రామములో ఈ నెల 2వ తేదీ రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. ఒక నిరుపేదకు చెందిన రెండు ఇళ్ళు పూర్తిగా కాలిపోయినవి.

ప్రభుత్వపు అప్పులు వాయిదావేయించాలని అభ్యర్థన

కర్నూలు, జనవరి 7

కడప జిల్లా రైతాంగం తరపున శాసనసభ్యులు శ్రీ పి. నరసింహారెడ్డి, రైతుసంఘనాయకులు శ్రీ ఆర్. నాగిరెడ్డి గార్లు యిటీవల రెవిన్యూ మంత్రిగారిని కలుసుకొని కడప మెరెరాండం సమర్పించారు.

అతి వృష్టి కారణంగా కడప జిల్లాలో ఈ సంవత్సరం పంటలు దెబ్బతిన్నాయనీ, ప్రభుత్వంవారికి రైతాంగము యివ్వవలసిన అప్పులు తీర్చ గలిగిన స్థితిలో లేరనీ, అందుచేత అప్పులన్నీ తాత్కాలికంగా అప్పు చేయించాలని రాయబారులు కోరారు.

మంత్రిగారు సమాధానం చెపుతూ తాలూకాలవారీ సమాచారం సేకరించి అప్పులు వాయిదా వేయవలసిందిగా తగు ఉత్తర్వులు పంపగలమని తెలియజేశారు.

కడప బాలుపల్లి రోడ్డు

ప్రభుత్వ అజమాయిషీ క్రిందికి తీసుకోవాలని వినతి

కర్నూలు, జనవరి 7

కడపజిల్లా రాజంపేట, సిద్దవటం తాలూకాల ప్రజాసేకం తరపున శాసనసభ్యులు శ్రీ పి. నరసింహారెడ్డిగారు డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగార్ని కలుసుకొని ఒక మెమెరాండం సమర్పించారు.

కడప - బాలుపల్లి రాస్తాను ప్రభుత్వం రవాణాకు క్రిందికి తీసుకొని అభివృద్ధి చేయాలనీ, రాజంపేట సిద్దవటం తాలూకాలకు విద్యుచ్ఛక్తి సంధరా చేసే యత్నాలు చురుకుగా కొనసాగించాలని మెమెరాండంలో పేర్కొన్నారు.

డిప్యూటీ ముఖ్యమంత్రి సమాధానం చెపుతూ కడప - బాలుపల్లి రోడ్డును హైవేస్ క్రిందికి తీసుకుపోయేందుకు అభ్యంతరం లేదనీ, కాని అందుకు కావలసిన ధన సహాయం విషయంలో చీఫ్ ఇంజనీరును ఆలోచించి అవసరంపుచే యీ సంవత్సరము లేకపోతే వచ్చే సంవత్సరము ప్రభుత్వం క్రిందికి తీసుకుంటామనీ, విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో పని చురుకుగా సాగేట్టు చూస్తామనీ తెలియజేశారు.

బావుల త్రవ్వకానికి సబ్సిడీలు ఇవ్వాలి

పత్తికొండ తాలూకా కమ్యూనిస్టు కార్యకర్తల అభ్యర్థన

పత్తికొండ, జనవరి 4

రైతులు బావులు త్రవ్వించుకొనే నిమిత్తం, ప్రభుత్వం సబ్సిడీలు ఇవ్వాలని కోరుతూ ఇటీవల జరిగిన పత్తికొండ తాలూకా కమ్యూనిస్టు కార్యకర్తల సమావేశంలో తీర్మానించబడింది.

ఆంధ్రప్రభుత్వం పత్తికొండతాలూకాలోఉన్న శిథిలావస్థలో ఉన్న ఫారెస్టులో సాగుకు లాయకైన భూములు వీరులకు ఇచ్చి, వ్యవసాయ పరికరాలు కనీసం ఉచితంగా సమాయంచేయాలని కోరారు. కర్నూలు నుండి గుత్తికోట వరకు ఉన్న ఫ్యామిన్ రోడ్డును మరమ్మతు చేయించి బస్సు రూటు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తిచేశారు. మద్యనిషేధచట్టం, నూతన ప్రాథమిక విద్యావిధానం రద్దు చేయాలని, రెండు సంవత్సరాలవరకు అప్పులపై మారటోరియం ప్రకటించాలని, ఇప్పుడు డిక్రీ అయిన వాటిని కూడ నిలుపుదల చేయాలని కోరుతూ మరొక్కొన్ని తీర్మానాలు చేశారు.

ఆలంశక్తిపై ప్రాథమిక చర్చలు

సోమవారం నుండి వాషింగ్టన్‌లో

వాషింగ్టన్, జనవరి 8

అణుశక్తిగురించి అమెరికా-రష్యాల సభ్యత్వ సమాలోచన విషయమై ప్రాథమిక చర్చలను వాషింగ్టన్‌లో జరపేందుకు ఉభయులూ మొన్న అంగీకరించారు. ఈ ప్రాథమిక చర్చలను సోమవారం నుండి ప్రారంభించేందుకు ఇప్పుడు నిర్ణయం జరిగింది.

అమెరికాలోని సోవియట్ రాయబారి జార్జి జాకోబ్, అమెరికా విదేశాంగ మంత్రి డుల్లెస్‌ల మధ్య ప్రాథమిక చర్చలు కొనసాగుతాయి.

మద్యనిషేధ చట్టం విఫలమైనమాట నిజం

గీత కార్మికసంఘ రాయబారవర్గానికి మద్యనిషేధ శాఖామంత్రి సమాధానం

కర్నూలు, జనవరి 9

"సిద్ధాంతరీత్యా మద్యనిషేధ చట్టం ఉండాలని మేము అనుకుంటున్నప్పటికీ, అది ఆచరణలో విఫలమైన మాట నిజం" అని మద్యనిషేధశాఖామంత్రి ఆంధ్రరాష్ట్ర గీత కార్మికసంఘ రాయబార వర్గం వారిని కలుసుకున్న సందర్భంలో అన్నారు.

మద్యనిషేధ చట్టం రద్దుచేయాలని యాభైవేలమంది జనసమీకరణం ఆందోళనగురించి మంత్రులకు, ఆంధ్ర శాసనసభ్యులకు తెలియజేసి ఈసమావేశంలోనే చట్టాన్ని రద్దు చేయాలని కోరుతుకరాష్ట్ర కల్లుగీత కార్మికసంఘం ఈ రాయబారవర్గాన్ని ఇక్కడకు పంపింది.

రాయబారవర్గంలో రాష్ట్రసంఘం అధ్యక్షులు శ్రీ మురారి లక్ష్మీపతి ఎమ్. ఎ. బి. యల్; కృష్ణాజిల్లా గీత కార్మికసంఘాధ్యక్షులు శ్రీ సింహాద్రి గోపాలరావు, తుని తాలూకా సంఘ కార్యదర్శి శ్రీ పిల్లి అప్పారావు, గుంటూరుజిల్లా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ కర్నా వెంకట్రావు, శ్రీ మేకపోతుల సిద్ధయ్యగార్లు, కర్నూలు జిల్లా ప్రతినిధులు శ్రీ రాంపురం అయ్యన్న గౌడ్, శ్రీ నర్సయ్యగౌడ్, నాగన్న గౌడ్ గారలు పాల్గొన్నారు.

రాయబార కమిటీవారు మంత్రులందరినీ కలుసుకొని రాష్ట్ర సంఘ వినతి పత్రాన్ని సమర్పించారు. కానన సభ హాస్టలుకు వెళ్ళి అన్ని శాఖల శాసన సభ్యులను కలుసుకున్నారు. వినతి పత్రాలు అందజేశారు.

మద్యనిషేధ చట్టం మీద శాసన సభ చర్చ జరుపుతున్న సమయంలో ఈ రాయబార కమిటీవారు ప్రతి శాసనసభ్యుని కలుసుకొని చట్టాన్ని రద్దు చేసేట్లు చేయాలని కోరారు.

కాంగ్రెసు శాసనసభ్యులనేకులు ఈ చట్టం రద్దు చేయుటకు తమ సహకారమేనని అన్నారట.

తక్షణ కోర్కెలు

రాయబార కమిటీ తమ విజ్ఞాపన పత్రంలో ఈ దిగువ కోర్కెలను తెలియజేశారు.

(1) మద్యపాన నిషేధచట్టం వెంటనే రద్దుచేయాలి. (2) పాత ఇజారా పద్ధతుల్లో ఆర్థిక స్తోమతుగల వారు పాటలద్వారా కల్లుగీత కార్మికులను కొల్లగొట్టడం ముఖ్య దళారీల బాగుపడటం, వృత్తిదారులు దారిద్ర్యంతో కమిలిపోవడం జరిగేది. ఈ అనుభవం దృష్టిలో పెట్టుకొని ఇజారా పద్ధతికి స్వస్తిచెప్పి గీసేవారికే చెట్లుపై హక్కు వేసి అమ్ముకునే హక్కు ఇవ్వాలి. (3) ఆంధ్రలో అమలాపురం డీ అమలులోగల తాటిచెట్లు పరిశ్రమకు ప్రభుత్వం తగు ప్రోత్సాహమివ్వాలి. ఉత్పత్తి అయ్యే బెల్లం సంతటినీ సబ్సిడియోగం చేయగల డిస్టిలరీలను నెలకొల్పాలి. డిస్టిలరీను నెలకొల్పడానికి ప్రభుత్వం ప్రోత్సాహాన్నిస్తూ తాటిబెల్లానికి కనీస ధరనుగ్యారంటీ చేయాలి. (4) జైళ్లలో ప్రస్తుతమున్న ప్రాహిబిషన్ ఖైదీల నందరినీ వెంటనే విడుదల చేయాలి. (5) ప్రభుత్వ బంజరులలోయున్న తాటి, ఈత చెట్లకు నామమాత్రపు మన్నలు మాత్రం వసూలుచేసి గీతకు అనుమతించాలి.

మద్యనిషేధశాఖా మంత్రి రాయబారవర్గంవారికి సమాధానం చెబుతూ మద్యనిషేధచట్టం ఆచరణలో విఫలమైనదని అంగీకరించారు. ఈ కారణం చేతనే విచారణ కమిటీ వేశామనీ, ఆ కమిటీ రిపోర్టు వచ్చిన తర్వాత మార్చి బడ్జెట్ సమావేశంలో దీనిని గురించి చెప్పేస్తామని అన్నారు.

రెండు క్షణాలపాటు భూకంపం

దుమ్మగూడెం, జనవరి 6

తూర్పు గోదావరిజిల్లా దుమ్మగూడెంలో నిన్నటిదినం 5 గం. 30 నిముషాలకు ప్రచండమైనధ్వని, తీవ్రమైన వేగముతో భూమి రెండు క్షణాలు కంపించింది. ప్రజలు భీతావహులై ఇండ్లు వదిలి బయటికివచ్చి వేశారు. ఇండ్లు, మేడలు, ఇంకా ప్రతి వస్తువూ తీవ్రంగా కదలిపోయాయి. యిది రాబోయే పరిణామ చిన్న గ్రామాలలోకూడా జరిగినట్లు తెలుస్తున్నది.

పార్లమెంటు సభ్యుడు సర్దార్ ఆత్మసింగ్ జాజుధారి మ్యూనిక్‌లోని ఒక ఆసుపత్రిలో జనవరి 7 వ తేదీన మరణించారు.

బాషా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘ కార్యక్రమం

బరంపురం, జనవరి 3

ఒరిస్సా ఆంధ్ర నాయకులూ, విశాలాంధ్ర ఉత్తర సరిహద్దు సంఘం కార్యదర్శి అయిన శ్రీ జన్నాల వెంకట రమణమూర్తిగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

ప్రధాన మంత్రి అయిన శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారు డిసెంబరు 24 వ తేదీ భారత ప్రజా ప్రతినిధుల సభలో భారతదేశంలోని రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరణ చేయు నిమిత్తం భాషా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమీషను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. ఈ కమీషను కార్యక్రమాలలో ప్రభుత్వం అన్యాయంగా అక్రమంగా బ్రిటిష్ వారిచే ఏర్పాటు చేయబడిన రాష్ట్రాల సరిహద్దులు సరిదిద్దకార్యక్రమము ఎక్కడా కనబడడంలేదు. ఈ అనుమానాన్ని బలపరుస్తున్న విధంగా మద్రాసు ప్రభుత్వం కోర్కెపై ఆంధ్ర ప్రభుత్వానికి భారత ప్రభుత్వంవారు ఉత్తర ప్రభుత్వాలకు నచ్చిన వ్యక్తిని నియమించుకొని చిత్తూరుజిల్లా సరిహద్దులు సరిదిద్దుకోమని వ్రాసిన జాబు ప్రజల దృష్టినంతనూ కదలదుచున్నది. ప్రస్తుతం ఏర్పాటుచేసిన భాషా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమీషన్ చేయవలసిన కార్యక్రమము ప్రారంభం కావడంతోటే వైన తెలియజేసిన ఉత్తరం మద్రాసు ఆంధ్ర ప్రభుత్వాలకు ఎందుకు వ్రాసిందో చాల అనుమానంగా యుంది.

ఈ సందర్భంలో గంజాం కోరాపుట్టి జిల్లాలలోని ఆంధ్ర నాయకులపై గురుతరమైన బాధ్యతలగలదని నేను వారిని హెచ్చరించుచున్నాను. అందుచే తక్షణం గంజాం కోరాపుట్టి ఆంధ్ర నాయకుల సమావేశం బరంపురంలో ఏర్పాటుచేయ నిశ్చయించాను. ఈ విషయమై గంజాం కోరాపుట్టి ఆంధ్ర నాయకులు విశాలాంధ్ర ఉత్తర సరిహద్దుసంఘం వారి యాజమాన్యమున త్వరలో బరంపురంలో ఏర్పాటు చేయబడు సమావేశమునకు హాజరుకావలెనని ప్రార్థిస్తున్నాను. త్వరలో ఆంధ్ర నాయకులను సంప్రదించేతేదీ విశాలాంధ్ర ఉత్తర సరిహద్దు సంఘంవారు ప్రకటించుచున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

ఈ విషయం చర్చకు వచ్చినప్పుడు చైనా, ఉత్తర కొరియా ప్రభుత్వాలు చేసిన న్యాయమైన ప్రతిపాదనలు అగలు చర్చకే రానీయకుండా అమెరికా ప్రతినిధులు జాగాటిడీ తెచ్చారు.

"ఇప్పుడు కొరియా సమస్యపై గురించిన ప్రాథమిక చర్చలను అమెరికా ప్రతినిధి నిరంతరంగా నిలిపివేశాడు. ఆ చర్చలను వెంటనే తిరిగి ప్రారంభించడం అవసరమని చైనా ప్రభుత్వపు నిశ్చితాభిప్రాయం. ఈ చర్చలను ఇలాగే నిలిపి ఉంచుతే ఏ సమస్యా పరిష్కారం కాదు.

"ఐ. రా. సం. ప్రణాళికరీత్యా, అంతర్జాతీయ శాంతి, భద్రతల రక్షణ విషయంలో ఐ. రా. సం. పై కొన్ని బాధ్యతలున్నాయి. ఇన్నప్పటికైనా ఆ బాధ్యతలను నిర్వహించేందుకే ఐ. రా. సం. పూనుకోదలచినట్లయితే, కొరియాలో కేదేర్పడిన విషయం పరిశీలనను అది ఇక నొక్కిమాత్రం ఉపేక్షించకూడదు.

"యుద్ధఖైదీలను నచ్చచెప్పడాన్ని వెంటనే తిరిగి ప్రారంభించేందుకు ఒక మార్గాన్ని ఆలోచించి, ఐ. రా. సం. సభ్యులు కృషిచేయాలి. నిర్వహించాలి.

"కొరియా సమస్యను తిరిగి చర్చించేందుకు ఐ. రా. సం. నిర్ణయించినట్లయితే చైనా, ఉత్తరకొరియా ప్రతిపాదనలు ఆచరణలో పెట్టగలిగేందుకు అవకాశం కలిగించాలి."

సిస్మా సూత్రం అమలు జరిపించాలి

గోదేరు సభ డిమాండు

గోదేరు, జనవరి 5

పశ్చిమ గోదావరిజిల్లా దెందులూరు తాలూకా ఉత్పత్తిదారులు సంఘ యాజమాన్యాధ్వర్యాన యిక్కడ బహిరంగసభ జరిగింది. గ్రామపంచాయితీ బోర్డు అధ్యక్షులు శ్రీ తిరుపతిరాజుగారు అధ్యక్షత వహించారు.

ఈకాదు దెందులూరు ఉత్పత్తిదారులను ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై తాలూకా రైతుసంఘనాయకులు శ్రీ కోటపల్లి అప్పన్న; శ్రీ టి. కె. తిలక్ గారులు ఉపన్యసించారు.

సిస్మా సూత్రం ప్రకారం రైతులకు ఫ్యాక్టరీ యజమానులు ఇవ్వవలసిన బాకీని వెంటనే ఇప్పించాలనీ లేనియెడల అట్టి మిల్లులను రైతులు బహిష్కరించాలనీ కోరుతూ తీర్మానాలు చేశారు.

సిస్మా సూత్రం మిల్లర్లు అందరు అమలుజరిపేట్టు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ తీర్మానంచేసారు.

జీతాల బోర్డులో స్థానం ఇవ్వాలి

హైద్రాబాద్ రాష్ట్ర ప్రెస్ కార్మిక సంఘం డిమాండు

హైద్రాబాద్, జనవరి 5

హైద్రాబాద్ రాష్ట్ర ప్రెస్‌కార్మిక సంఘం సర్వసభ్య సమావేశం నిన్న నారాయణగూడాలో జరిగింది. దడపు కంటె ఎక్కువ లిమిటెడ్ కంపెనీ ప్రెస్సులు నుంచి పని వాడ సభకు వచ్చారు. శ్రీ అమరనాథ బర్మన్ ఆ సభకు అధ్యక్షత వహించారు.

పీఠర్ల జట్టీకల మూసివేతకు వేలికి రు. 8 లు (ఎ. జి) చొప్పున కార్మికుల కివ్వాలనిదినా ప్రెస్ యజమానులు సంఘాన్ని కోరుతూ ఆ సభలో ఒక తీర్మానం చేశారు.

ప్రెస్ పరిశ్రమకు సంబంధించిన జీతాల బోర్డులో హిందు మజ్‌దూర్ సభకు చెందిన ఇద్దరకు స్థానం ఇచ్చి, హైద్రాబాదు రాష్ట్ర ప్రెస్ కార్మిక సంఘానికి ప్రాతినిధ్యం ఇవ్వకుండా తప్పించుకొంటున్న ప్రభుత్వ విధానానికి సభవారు నిరసన తెలిపారు. ఎల్. నారాయణన్ అనే వ్యక్తి జీతాల బోర్డులో ఎవ్వరికీ ప్రాతినిధ్యం వహించడం లేదనీ, అతనిని తొలగించి కార్మిక ప్రెస్ కార్మికసంఘ ప్రతినిధికి స్థానం ఇవ్వాలనీ కోరారు.

రాజకీయ ఖైదీల విడుదల సమస్య

దేశక్షేమానికి భంగకరమని పాక్ ప్రధాని

ఢాకా, జనవరి 8

రాజకీయ ఖైదీలను విడుదల చేయడంలో ప్రభుత్వం సంకోచించడానికి కారణం దేశరక్షణ భద్రతలకు నష్టం కల్గుతుందేమోనని మాత్రమే అని పాకిస్తాన్ ప్రధాని మహమ్మద్ అలీ నేటి రాత్రి తెలియజేశారు.

రాష్ట్ర ముస్లిమ్‌లీగ్ పార్లమెంటరీ బోర్డు సమావేశానికి ప్రధాని బర్దాన్ భవనానికి వెళ్ళగా పత్రికా విలేఖరులడిగిన ప్రశ్నకు అతడింకా ఇలా తెలియజేశాడు.

"స్వాతంత్ర్యానికి భంగం కల్గకూడదనే మా అభిప్రాయం. కాని దేశభద్రత ఏ విధంగాను భంగకరం కాకూడదు.

"ఈ రాష్ట్రంలో చాలమంది రాజకీయ ఖైదీ లిప్పటికే విడుదల అయారు. వాళ్ళు వచ్చే ఎన్నికలలో పోటీచేస్తున్నారు. అయినప్పటికీ ఇతర రాజకీయ ఖైదీల విషయం కూడా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయి."

మరో ప్రశ్నకు సమాధానం చెబుతూ వచ్చే ఎన్నికలు ప్రశాంతంగానే వుంటాయనీ, ప్రతి పక్షాలు మాత్రమే రాడీ చర్యలకు దిగుతున్నారనీ పాక్ ప్రధాని అన్నాడు. ఎన్నికలు ప్రశాంతంగా జరగేటట్లు సహకరించవలసిందని వారిని తాను అభ్యర్థించినట్లు కూడా పాక్ ప్రధాని తెలియజేశాడు.

కేంద్ర ముస్లిమ్‌లీగ్ తూర్పు పాకిస్తాన్ ముస్లిమ్‌లీగ్‌కు వచ్చే ఎన్నికలకు గాను రెండు సీటులేకనీ, ఎన్నికల వ్యవహారాలలో ప్రభుత్వోద్యోగులు కలుగజేసుకోకూడదని కూడా పాక్ ప్రధాని అన్నాడు.

కేంద్ర ఉత్పత్తిశాఖా మంత్రి శ్రీ కె. సి. రెడ్డిగారు బొంబాయి నుండి ఢిల్లీ వెళ్లారు.

సంక్షిప్తవార్తలు

గణకవారి పల్లి

అనంతపురంజిల్లా పెనుకొండ తాలూకా గణకవారిపల్లిలో ఈనెల 2వ తేదీన కమ్యూనిస్టుపార్టీవారి మనూళ్ళ సంబంధంలో బహిరంగసభ ఏర్పాటు చేయబడింది. శ్రీ నుబ్బయ్యగారి సభకు అధ్యక్షత వహించారు. శ్రీ బిరుకలు సదాశివరావుగారు రైతుఉద్యమంద్వారా సాధించిన విజయాలను గురించి ముచ్చటించారు. గ్రామ యువకులు సుమారు రు 120 లు పార్టీ నిధి వసూలుచేసి ఇచ్చారు. అన్నిరకాల అక్రమాలపై రెడీడ్లు మారుటోరియం ప్రకటించాలని, మద్యనిషేధం, నూతన ప్రాథమికవిద్యావిధానంరద్దుచేయాలని, బంజరుభూములు పేదలకు పంచిపెట్టాలని సభలో తీర్మానాలు చేయబడినవి.

కర్నూలు

ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ కార్యకర్తల, కార్యనిర్వాహకవర్గ సమావేశం ఈ నెల 2వ తేదీన శ్రీ మోతే జానకిరామారావుగారి అధ్యక్షతన కర్నూలులో జరిగింది. మద్యపాన నిషేధ చట్టాన్ని అమలుపరచాలని, గృహపరిశ్రమలను ప్రోత్సహించాలని, ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచారసంఘం, విజయవాడను గుర్తించి, ఆ సంస్థకు ఆర్థిక సహాయంచేయాలని, సెకండరీస్కూళ్ళలో హిందీని పరీక్షావిషయంగా చేయాలని, ప్రభుత్వం వారిని కోరుతూ తీర్మానించబడింది.

నెల్లూరు

నెల్లూరు వి. ఆర్. కాలేజీ హాలులో ఈనెల 5వ తేదీ సాయంకాలం జిల్లా టీచర్సు గిల్డు యాజమాన్యాన శ్రీ రాయసం వెంకట శివుడిగారి మరణానికి సంతాపం తెలిపే నిమిత్తం సభ ఏర్పాటు చేయబడింది. కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ శ్రీ యం. యస్. రాఘవన్‌గారు సభకు అధ్యక్షత వహించారు. మజువరు వక్తలు శ్రీ రాయసం వెంకట శివుడుగారి గుణాతిశయాలను గూర్చి ప్రసంగించారు. తరువాత శ్రీ రాయసం వెంకట శివుడుగారి మరణానికి సంతాపం, ఆయన కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ప్రవేశపెట్టిన తీర్మానం ఆమోదించబడింది.

గుంటూరు

గుంటూరు కొత్తహాలులో ఈనెల 3 వ తేదీన జరిగిన బహిరంగసభకు శ్రీ కొత్త రఘురామయ్య (పార్లమెంటు సభ్యులు) గారు అధ్యక్షతవహించారు. కేంద్ర ప్రభుత్వ హోంశాఖ ఉపమంత్రి ఉపన్యసిస్తూ, పాకిస్తాన్ అమెరికాతో సైనికసంధి చేసుకోవడం, అణుశక్తి వేళానికి క్రమాదపరంగా మారుమిత్తుందన్నారు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ, రాజధానిసమస్య చాల చిన్నసమస్య అని, దానిపై 'రగడ' చేసుకోకూడదని చెప్పారు. సభాధ్యక్షులు శ్రీ గోపాలరెడ్డిగారికి వ్యక్తిగతమైనఅభిప్రాయంప్రకటించారు. సభకు సుమారు వెయ్యిమంది వందలుమంది వచ్చారు.

నారసింహ నాయని కండ్రిగ

కందుకూరు తాలూకా నారసింహనాయని కండ్రిగలో ఈనెల 1 వ తేదీన నందికొండ ప్రాజెక్టుసభ జరిగింది. శ్రీ పర్రా గురవయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కె. రామలు, చమిడిరెడ్డిగార్లు సభలో ఉపన్యసించారు. నందికొండ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం పూనుకొంటూదానిని వెంటనే పంచవర్షప్రణాళికలో చేర్పించాలని, మైనరు ఇరిగేషన్ స్కీములో వెంగళాపురం ప్రాజెక్టును చేర్చి త్వరలో నిర్మించాలని, టంగుటూరునుండి కామేపల్లి వరకు వేసిన బట్టి రోడ్డును కమ్యూనిటీ ప్రాజెక్టుల స్కీములో చేర్చి, నారసింహనాయుని కండ్రిగ, వర్తినేనిపాలెం గుండా కనిగిరిదాకా పూర్తిచేసి, మెటల్ వేయించాలని కోరుతూ తీర్మానించారు. సభానంతరం, తమిడిపూడు జట్టు వారికే, కాంబాయి బుర్రకథ చెప్పబడింది.

సభలు సమావేశాలు

ఆంధ్రరాష్ట్ర హరిజనబోర్డు సమావేశం జనవరి 19 వ తేదీన రాష్ట్ర హరిజన సేవాసంఘ కార్యాలయంలో, బ్రాడీపేట 4 వ లైను, గుంటూరులో జరుగుతుంది.

♦ ♦ ♦

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు కమిటీ విస్తృత సమావేశం ఇది వరకు ప్రకటించినట్లుగా అనాయితీ గ్రామంలో గాక కన్నవరం తాలూకా చేర్లపాలెం గ్రామంలో జనవరి 16 వ తేదీ నుండి 19 వ తేదీ వరకూ జరుగుతుందని కృష్ణాజిల్లా కమిటీ కార్యదర్శి శ్రీ కొండపల్లి సీతారామయ్యగారు ప్రకటిస్తున్నారు.

రేడియో

జనవరి 12 మంగళవారం

విజయవాడ (357.1 మీటర్లలో)

ఉదయము: 6-55 వ్యాయామము; 7-0 (తె. వా); 7-15 భక్తిగీతము; 7-30 భక్తిగీతము; 8-0 (ఆం. వా); మధ్యాహ్నము: 12-30 మాధ్యమిక పాఠశాల

'మాతృప్రాథమిక విద్యావిధానంవల్ల మేలుకన్న కీడు వచ్చు!'

విద్యాశాఖ పద్దుపై పలువురు సభ్యుల విమర్శ: విద్యార్థుల మహజర్ల నివేదన

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, జనవరి 9

నేటి మధ్యాహ్నం ఆంధ్రశాసనసభ తిరిగి సమావేశమైనప్పుడు విద్యామంత్రి ప్రతిపాదించిన విద్యాగ్రాంటుకుకోత తీర్మానంపై చర్చ ప్రారంభమైనది. కోత తీర్మానంపై ప్రసంగించిన సభ్యులందరూ నూతన ప్రాథమిక విద్యావిధానాన్ని రద్దు చేయవలసిన ఆవశ్యకతను గురించి ఉద్ఘాటించారు. శ్రీ పులుపుల వెంకట శివయ్యగారు విద్యార్థుల మహజర్లను సభవారి కందించారు.

విద్యామంత్రి శ్రీ కట్టాభిరామారావు విద్యాశాఖకు రు. 2,37,96,000 గ్రాంటుకోయాలని డిమాండు ప్రతిపాదించుతూ యిలా అన్నారు:

బడ్జెట్‌లో యీ మొత్తం 20 శాతంగావుంది. ఇది సరిపోతుందాంటే చాలదు. కాని ప్రస్తుత పరిస్థితులలో యింతకంటె ఎక్కువ కేటాయించడం కష్టం.

రాష్ట్ర విభజన తరువాత కూడా రాయలసీమ కళాశాలలు మద్రాసు విశ్వవిద్యాలయం క్రిందనే వున్నాయి. వాటిని త్వరలోనే ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చేర్చడానికి కృషి చేస్తున్నాం. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో సంప్రతించి రాయలసీమలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు ప్రారంభించడానికి పూనుకొంటాము.

నూతన ప్రాథమిక విద్యావిధానం గత ఉమ్మడిరాష్ట్రంలో అమలు జరిపారు. తరువాత అసెంబ్లీ చర్చలలో దానిపై కొన్ని అభిప్రాయాలు వెలిబుచ్చారు. పరిశీలన కమిటీ యీ విషయాలన్నీ పరిశీలించి ఒక నివేదిక యిచ్చింది. అందువలన యిప్పుడు త్వరపడి యీ నూతన విధానంపై ఎలాంటి చర్యా తీసుకొనరాదు. విషయాలు, నివేదికలు అన్నీ పరిశీలించి తర్వాత సభల జాబితాలో గానే ఒక అభిప్రాయానికి వద్దాం.

డిటెన్షను రద్దు

ఉపాధ్యాయులు డిటెన్షను వుంచాలంటున్నారు. విద్యార్థులు కాదంటున్నారు. నేను అన్నీ పరిశీలించి ఆ విధానాన్ని రద్దు చేశాను. అది ఈ సంవత్సరమునుండే అమలులోకి వస్తుంది.

ఈ డిమాండులో నూటికి 59 పాళ్లు ప్రాథమిక విద్యకు ప్రత్యేకించబడింది అన్నారు.

తరువాత మంత్రిగారు వివిధ విద్యా సంస్థలలో నెలకొల్పబడిన, రేడియోలు చిత్ర ప్రదర్శన ఏర్పాట్లను గురించి వివరించారు.

ఇంజనీరింగ్ మొదలయిన సాంకేతిక సంస్థలనుంచి బేసిక్ విద్యాసంస్థలకు అయే ఖర్చును వివరించారు.

"నేను మన విద్యాసంస్థల పరిస్థితి దృష్ట్యా, విద్యావిధానంలో మార్పు లేవాలని త్రికరణశుద్ధిగా నమ్ముతున్నాను. పరిశీలన కమిటీ రిపోర్టు మనకు రాగానే మీ ముందుంచుతాను.

అందువలన ఈ డిమాండును ఆమోదించమని కోరుతాను అన్నారు.

కోతతీర్మానం

అనంతరం శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు నూతన ప్రాథమిక విద్యావిధానాన్ని రద్దు చేయాలని కోరుతూ కోత తీర్మానాన్ని ప్రతిపాదించారు.

శ్రీ పులుపుల వెంకటశివయ్యగారు కోత తీర్మానాన్ని బలపరుస్తూ ప్రసంగించారు.

ఈ సందర్భంలోనే అయిన 127 విద్యాసంస్థలనుంచి 20 వేలమందివిద్యార్థుల సంతకాలతో వున్న మహజర్లను శాసనసభకు, మరో 16 వేల సంతకాలతో కూడిన మహజర్లను విద్యామంత్రికి సమర్పించారు.

చిదానందంగారు లేచి మహజర్లను గురించి ఏవేవో చెప్ప ప్రారంభించారు స్పీకరు కలిగించుకొని సభాకార్యక్రమానికి అడ్డుతగలడం సబబుకాదని ఆయనను హెచ్చరించారు.

శ్రీ శివయ్య ప్రసంగం

శ్రీ శివయ్యగారిలా ప్రసంగించారు:

నాకు ఇటీవల ఒక కొత్త అనుభవం కలిగింది. నేను యీరోజు సెనెట్ సమావేశానికి వెళ్ళడం తటస్థించింది. అందు ప్రతివారూ 80 ఏళ్ళవారుగా కనబడుతున్నారు. విశ్వవిద్యాలయ చట్టాన్ని మార్చాలని కోరారు. ప్రతి సెనెటర్ సభ్యుడూ యిందుకు సుముఖంగా వున్నాడు. యూనివర్సిటీ ఎక్కువ ప్రజాస్వామికంగా వుండేలా చట్టాన్ని సవరించాలనేదే అందరి అభిలాష.

ప్రస్తుతం సెనెట్‌లో అధిక సంఖ్యాక సభ్యులు నామినేట్ చేయబడినవారు. ఎన్నికోబడినవారు తక్కువ. అందువలన ప్రభుత్వం తక్షణం యీ చట్టాన్ని సవరించాలి.

ఇరిజిష్టర్డు గ్రాడ్యుయేట్స్ జాబితా విషయం. చనిపోయిన వారి పేర్లు కూడా జాబితాలో వున్నాయి.

మన యూనివర్సిటీ నాన్ టీచింగ్ విద్యాసంస్థగా కంటే విద్యార్థులపై పన్నులవసూలు సంస్థగా తయారవుతోంది.

యస్. యస్. యల్. సి. కోర్సును యూనివర్సిటీ కోర్సులో సమ్మిళితం చేయాలి.

నూతన ప్రాథమిక విద్యావిధానం. దీని ప్రకారం రోజుకు 3 గంటలు మాత్రమే చదువు. మిగతా కాలంలో యిళ్ళ దగ్గర చదువు, వృత్తి పనుల అభ్యాసం; మొదలైనవి చేయాలట. ఇదీ విషయం. ఇక పరిశీలన కమిటీ నివేదిక చూద్దామా అంటే, అసలు యీ కొత్త విద్యావిధానం మెరుగులు యేమిటో చెప్పకుండా, దీని ప్రకారం పంతుళ్ళభారం ఎక్కువయిందని చెప్పింది. అంతే.

కాంగ్రెసువాది వ్యతిరేకత

శ్రీ బి. కృష్ణమూర్తిరావు (కాం.) మాట్లాడుతూ ఇలా అన్నారు.

కొత్త ప్రాథమిక విద్యా విధానంపై చాలా ఆందోళనవుంది. నేను కూడా వ్యక్తిగతంగా దాన్ని వ్యతిరేకిస్తున్నాను. దానివలన ఎలాంటి మేలూ లేదనే నా విశ్వాసం. అయితే మన ప్రభుత్వం దీన్ని ప్రవేశపెట్టలేదు. దీన్ని అమలు జరపుతామని వారు పట్టుబట్టడంలేదు. అందువలన కచ్చేరీ సమావేశంలో దీన్ని నిర్ణయించుదాం.

నా అభిప్రాయం ప్రకారం స్థానిక సంస్థలనుంచి విద్యా నిర్వహణ స్వాధీనపరచుకొని నిర్వహించాలి.

ప్రతిష్ఠలకు పోరాదని లచ్చన్నగారి హితవు

కృషికార్ లోక్‌పార్టీ నాయకుడు శ్రీ గౌతులచ్చన్నగారు మాట్లాడుతూ 100 కి 9) మందిగావున్న పాటశలవం పిల్లలు అక్షరాభ్యాసంనుండి బడికిపోతే తప్ప చదువుసంధ్యలురావు అన్నారు.

ఆయనింకా యిలాంటన్నారు;

ఈనాటి విద్యావిధానం పాటశలవం పిల్లల విద్యాభివృద్ధికి ఏమాత్రం తోడ్పడదు. యిది పట్టి మోసమని చెప్పదలచుకున్నాను.

ప్రభుత్వం ప్రతిష్ఠలకు, పట్టింపులకు పోకుండా దానిని మార్చాలి. యీ విద్యావిధానాన్ని గురించి విశ్వనాథం గారు మద్రాసులో వివరంగా వివరించియే ఉన్నారు.

అందువల్ల ప్రస్తుత విద్యావిధానాన్ని మార్చవలెనని కోరుతున్నాను.

తిరుపతిలో విశ్వవిద్యాలయం: సీతారామయ్యగారి సూచన

శ్రీ సీతారామయ్య (కమ్యూనిస్టు-మదనపల్లి) ఇలా ప్రసంగించారు.

విద్యకు 2,37 లక్షలు మంజూరు కావాలని ప్రభుత్వం కోరుతున్నది.

రాయలసీమ విశ్వవిద్యాలయాలను ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధించుతారని తెలిపినందుకు సంతోషపడుచున్నాను. వారి అభిప్రాయం ప్రకారం ఏదో రెండు సంవత్సరాలు కాలం పట్టేటట్లుంది కాని పట్టే జాప్యం ఎందుకు అనుకుంటున్నారో? అన్ని ప్రశ్నిస్తున్నాను.

తిరుపతిలో దేవుడి డబ్బుతో ఎందుకు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయకూడదు? మదనపల్లెలో మెడికల్ కాలేజీ పెట్టాలని అభ్యర్థన, అందో తర్వాత మంత్రి గారు రాష్ట్రంలో మన కళాశాలలుండాల్సిన అవసరం లేదు.

అన్ని రాజకీయపార్టీలు, అన్ని విద్యా సంస్థలు కూడా వాంఛించారికి ఈ విషయాలను గురించి తెలిపారు.

విశ్వవిద్యాలయానికి తిరుపతి దేవస్థానపు డబ్బును ఉపయోగించాలి. జూనియర్ కాలేజీకి కళాశాలలు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధించాలని తిరుపతిలో సబ్ సెంటరు తెరవాలనికోరుతున్నాను.

నందిగామలో పాలిటెక్నిక్ కాలేజీ చిత్తూరు, వైద్య కళాశాల, కడపలో అగ్రికల్చరు, అనంతపురంలో పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు (స్వతంత్ర) ఇలా అన్నారు:

బళ్ళారిలో పాలిటెక్నికల్ కళాశాలవుంది. అందులోని ఆంధ్ర విద్యార్థులను ఎవ్వరూ గౌరవించటంలేదు.

ఈనాటి విద్యావిధానం నిరుద్యోగ సమస్యను ఎక్కువచేస్తుందే కానిదాన్ని పరిష్కరించలేదు.

విద్యాస్థాయిలో పతనం

శ్రీ సిద్దన్నగౌడు (ప్రజాసోషలిస్టు) ఇలా అన్నారు:

నేటి విద్యావిధానం శాస్త్రీయ విద్యావిధానం అని చెప్ప సాహసించుకున్నాను. పోలీసులు లేనిచోట పరీక్షలు జరిగే స్థితిలోలేదంటే డిసిప్లిను ఎలావుందో తెలుసుకోవచ్చు. విద్యాస్థాయి కూడ తగ్గిపోయింది.

విద్యాభివృద్ధికి నిపుణ కమిటీనివేసి విద్యాభివృద్ధికి కృషిచేయాలి. విద్యాశాఖలో అనేక డిపార్టుమెంటు అండటం వల్లకూడా ఈ స్థాయితగ్గుటకు తోడ్పడుతుంది.

రాజ్యాంగంలోని 46 వ నిబంధనల ప్రకారం 10 సంవత్సరాలలో పైవారందరికి విద్య గరుపవలయునని వుంది. అందుకు ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను.

శ్రీ శంకర్ రావు శంగారు (స్వతంత్ర) ఇలా మాట్లాడారు:

ప్రతి పంచాయితీ బోర్డులోనూ లైబ్రరీఫండు కలుపుచేస్తున్నారు. అది పుస్తకాలుగా వినియోగించుటలేదు. ఆ నిధి ఏమి అవుతుందో? తెలియజేయాలి. ఆ ఫండుతో సంచారాయితి ఆవరణలో లైబ్రరీలు ఏర్పాటుచేయాలి.

నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి పూనుకోవాలని కోరుచున్నాను.

శ్రీ మూర్తిరాజుగారు (కాంగ్రెసు) ఇలా అన్నారు:

డిమాండును బలపరుస్తున్నాను. నా అనుభవంవల్ల యీ విద్యా విధానం చాలా పొదుపుగా యుంటుందని భావించుచున్నాను.

శ్రీ పుల్లారెడ్డి (కమ్యూనిస్టు) ఇలా ప్రసంగించారు:

ఇప్పుడు విద్యాబోధనకు ముఖ్యమైన కాలం చాలా తక్కువగా వుంది.

1960 సంవత్సరానికి 14 సంవత్సరాల వయస్సుగలవారికి నిర్బంధ విద్యా విధానం ద్వారా చదువు నేర్పాలని వుంది.

500 జనాభాగల గ్రామాల్లో స్కూళ్ళు పెట్టవలయునని యుండి తక్కువ జనసంఖ్యగల గ్రామాల్లో వారికి చదువుకునే అవకాశంలేదు. ఇతర గ్రామాలల్లోఆ గ్రామాలు కలిపితే అక్కడకుపోయి పిల్లలు చదువుకొనుట సాధ్యమా అనేది ఆలోచించండి. అన్నిగ్రామాల్లో పాఠశాలలు తెరువవలెనని కోరుతున్నాను.

ప్రాథమిక విద్యావ్యాప్తి విషయంలో మరొక విషయం. పుపాధ్యాయులకు చాల తక్కువ జీతాలున్నాయని, వారి జీతాలు పెంచాలని కోరుచున్నాను.

మిడిల్ స్కూల్సులో రెండు మూడాలు ఏర్పడి జీతాలు యివ్వక పుపాధ్యాయులను చాలా కష్టపెట్టుచున్నారు.

ఈ విద్యావిధానం వల్ల విద్యాభివృద్ధి జరగుటలేదని విద్యావ్యాప్తికి బదులు విద్యను నిరోధిస్తుందని కాంగ్రెసు సర్దారులవారుకూడా పుపన్యసించారు. విశ్వనాథంగారు మాత్రం దీనివల్లా కృత్యులు నేర్పకూడదని అంటున్నారు. ఇది ప్రజలను మోసం చేస్తుంది తప్ప మరొకటికాదు.

5 సంవత్సరాల పిల్లలు చాకలి, మంగలి వృత్తి కుటుంబాలకు చెందిన వారు వ్యవసాయ పనులు చేస్తారా? అందుకు ఉత్సాహముటుందా అని ఆలోచించండి.

గృహపరిశ్రమల శిథిలావస్థ

గృహ పరిశ్రమలు శిథిలావస్థకు వస్తున్నాయని ప్రముఖులు చాలామంది చెప్పారు. శ్రీ విశ్వనాథంగారుకూడా పూర్వం తీవ్రంగా ఖండించారు. శిథిలావస్థలో గ్రామ పరిశ్రమలున్నప్పుడు అణచేయండి, యివిచేయండనటం, చదువుకు గుండెలున్న చుట్టడంకాదా?

1945-46 లో 1 తరగతిలో 11 లక్షలమంది విద్యార్థులుంటే, 5 వ సంవత్సరం వచ్చేసరికి యివేనాళ్ళు వున్నాయి. కాని 49 సంవత్సరంలో 5 వ తరగతిలో 6 లక్షల విద్యార్థులుంటే అంటే దాదాపు సగంమంది మధ్యలో రాలిపోతున్నారు! ప్రభుత్వం యిచ్చే ఉత్సాహంవల్ల మన ఆర్థిక దుర్దశవల్ల యిలా జరగుతుంది. ఇవన్నీ చూస్తూ యీవిధానం అమలుజరపుట దుర్బుద్ధియని ఘాటుగానడవడం ఉపయోగించాల్సి వస్తున్నందుకు బాధపడుతున్నాను.

ప్రభుత్వం విద్యాభివృద్ధికి పూనుకొనుటకు భయపడుతుంది. గ్రామాల్లో భూస్వాములకు, పాలకవర్గాలకు వ్యతిరేకంగా ప్రజలు చైతన్యంగా ముందుకు వస్తుంటే, వారి పిల్లలు చదువుకొని చైతన్యవంతులయితే వారి పెత్తనాన్ని కూలదోస్తారన్న భయంతోనే యీ విధానాన్ని ప్రవేశపెట్టి ప్రజలలో విద్యాభివృద్ధికి నిరోధిస్తోంది.

శ్రీ వేమలపల్లి శ్రీకృష్ణ ఇలా అన్నారు:

జమీందారి రద్దువల్ల 1 లక్ష రూపాయల విరాళం తగ్గిందని మంత్రిగారు చెప్పారు. జమీందారి విధానం రద్దు నుంచి ఈ విధంగా నష్టం కలిగించకపోతే ఆర్డినెంటుమంచిదికాదు. ఆమొత్తాన్ని ప్రభుత్వమిచ్చి ఆ లోటు పూడ్చాలి.

మంత్రి జవాబు

చర్చకు విద్యామంత్రి కట్టా భిరామారావుగారు జవాబిస్తూ హిందూ దేశంలోని విశ్వవిద్యాలయాల్లో లేని డెమాక్రసీ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వుంది అన్నారు.

అనంతరం కోతతీర్మానం వోటుకు పెట్టగా వోడిపోయింది. 67 ప్రతిపాదనలు గానూ, 56 గురు అనుకూలంగాను వోటు చేశారు.

తరువాత ప్రధాన డిమాండు వోటుకుపెట్టి నెగ్గినట్లు ప్రకటించబడింది.

హరిజనాభ్యుదయంపై ప్రభుత్వం శీతకన్ను

హరిజనపద్దుపై శాసనసభ చర్చ: మిగతాపద్దులకు శాసనసభ ఆమోదం

["విశాలాంధ్ర" విలేఖరి]

కర్నూలు, జనవరి 9

నేడు ఆంధ్ర శాసనసభలో హరిజనాభ్యుదయానికి ప్రతిపాదించిన పద్దునుకూడా సభవారామోదించారు. పద్దుపై మాట్లాడిన సభ్యులందరూ హరిజనాభ్యుదయంపట్ల ప్రభుత్వం శీతకన్ను వేస్తున్నదని విమర్శించారు. ఈ పద్దును ఆమోదించినమీదట మిగతా పద్దులన్నింటిని స్పీకరు ఒకటొకటిగ పేర్కొని సభ అమోదం పొందినట్లు ప్రకటించారు. అంతటితో బడ్జెటు పద్దులపై చర్చ ముగిసింది.

శ్రీ దామోదరం సంజీవయ్యగారు నేటి మధ్యాహ్నం శాసనసభలో 'హరిజనాభ్యుదయం' క్రింద రు. 22,80,100 లకు డిమాండును ప్రతిపాదించారు.

శ్రీ గంజి రామారావుగారు కోత తీర్మానం ప్రతిపాదించారు.

ఈ కోత తీర్మానంపై లోక్‌పార్టీ సభ్యులు శ్రీ కావలి నారాయణగారు ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

కాంగ్రెసు పరిపాలన ఏడేళ్ళయిందండి సాగుతోంది. కాని విశాఖ, శ్రీకాకుళం జిల్లాల్లో ఒక్కరికీ ఒక సెంటుభూమి కూడా యివ్వలేదు. హరిజనాభ్యుదయం అనేది కాగితమాత్రంగానే వుంది.

హాస్టళ్ళ విషయంలో చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. ప్రభుత్వ దృష్టికి తెచ్చినా ఫలితం లేకపోయింది. హరిజనాభ్యుదయ వాళ్ళు, హరిజనవాడలలో గాక, బంగళాలలో అధికారులుజపుకుంటారు అందువలన పట్టిమాటలు లాభంలేదు. మంత్రులు తర్నాటించినపుడల్లా హరిజన వాడలకు వెళ్ళాలి. వారి కష్టాలు తీర్చాలి. లేకపోతే కల్లబొల్లిబుర్రలలో లాభంలేదు;

శ్రీ గంజిగారేశ్వరరావు (కమ్యూనిస్టు) ప్రసంగిస్తూ ఈపద్దు క్రింద కేటాయించిన మొత్తం అల్పమన్నారు. కాలేజీ విద్యార్థుల స్కాలర్‌షిప్పులు సరిగా అందడంలేదని విమర్శించారు.

ఆయనింకా యిలాంటన్నారు.

అడిగాక హాస్టళ్ళలో విధిగా వుంటేనే స్కాలర్‌షిప్పులనే నిబంధనను తొలగించి, బయటవారికికూడా వర్తింపజేయాలి.

హరిజనులకు యిచ్చే సౌకర్యాలు క్రైస్తవులకు కూడా వర్తింప జేయాలి. హరిజనులు క్రైస్తవులయినంత మాత్రాన వారి ఆర్థిక స్థితి మెరుగు గాదుగదా?

హరిజన హాస్టళ్ళను ప్రభుత్వమే బాధ్యత వహించి నడపాలి. దర్శి తాలూకాలో 5 హైస్కూళ్ళున్నా ఆ తాలూకాలో ఒక్క హరిజన హాస్టలుకూడా లేదు.

హరిజనుల యిళ్ళ స్థలాల మంజూరులో చాలా జాప్యం జరుగుతోంది. ఇళ్ళ స్థలాలకు యింతో, అంతో ధనం కోరకుండా ఉచితంగా మంజూరు చేయాలి

అంతటితో చర్చ ముగించబడింది.

నగరంలో సినిమాలు
11—1—54

శ్రీమీనాక్షి కళామందిరం
చంద్రహారం
రామారావు, సావిత్రి, శ్రీరంజని, మూడు ఆటలు

శ్రీఈశ్వరమహాల్
పెంపుడు కొడుకు
ప్రసాద్, సావిత్రి, యస్.వి. రంగారావు
9 వ వారం రెండు ఆటలు

శ్రీమారుతి సినిమా
ప్రేమ లేఖలు (తెలుగు)
నర్గీస్, రాజకపూర్
3 వ వారం మూడు ఆటలు

శేష్ మహాల్
రుమేల (హిందీ)
నిరాబాలి, భగవాన్, శకుంతల
2 వ వారం మూడు ఆటలు

శ్రీలీలామహాల్
THE BEAST FROM 20,000 FATHOMS
పాతాళ భేతాళ మృగం
మూడు ఆటలు

దుర్గావిలాస్
మిలటరీ భోజనహోటల్
గవర్నరుపేట సెంటర్
విజయవాడ.2



సంపాదకులు: సుబ్రహ్మణ్యం, ప్రచురణకర్త:— కాట్రగడ్డ రాజగోపాలరావు:— ముద్రణ స్వతంత్ర కన్సర్న్స్ లిమిటెడ్ వారి స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, బకింగ్‌హాంపేట, విజయవాడ. సంపాదకవర్గం:— పొట్టూరి హనుమంతరావు, [అధ్యక్షులు] కంభంపాటి సత్యనారాయణ, కాట్రగడ్డ రాజగోపాలరావు